ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -80 పేజీలు - 08 వెల - 06/- బుధవారం2 జులై 2025

# పేదలను ఆదుకునేలా
# పేదల సేవలో కార్యక్రమం

## 2029కల్లా పేదరిక నిర్మూలనే పీ-4 లక్ష్యం: సీఎం

- ఒకటో తేదీన పెన్షన్లు ఇవ్వడంతో ప్రజల్లో ఆనందం
- గత ప్రభుత్వ హయాంలో జీతాలు, పెన్షన్లు సరిగా ఇవ్వలేదు
- వైసీపీ హయాంలో జరిగిన విధ్వంసాన్ని ఎప్పుడూ చూడలేదు
- నెలలోపు డీఎస్సీ ఉద్యోగాలు ఇస్తామని ప్రకటన
- మలకపల్లి ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు





రాజమండ్రి, **జూలై 01 ( రిపబ్లిక్ న్యూస్ ) :**
పేదలను ఆదుకునేలా 'పేదల సేవలో' కార్యక్రమం చేపట్టామని.. ఈ కార్యక్రమం ప్రపంచంలో ఎక్కడా జరగడం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఒకటో తేదీన పింఛన్లు ఇవ్వటం వల్ల ప్రజలు ఆనందంతో ఉన్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో జీతాలు, పెన్షన్లు సరిగా ఇవ్వలేదని విమర్శించారు. వైసీపీ హయాంలో జరిగిన విధ్వంసాన్ని తన జీవితంలో ఎప్పుడూ చూడలేదని అన్నారు. నెలలోపు డీఎస్సీ ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించారు. తూర్పుగోదావరి జిల్లా మలకపల్లి ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. భారతదేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా పింఛన్లు ఇస్తున్నామని వెల్లడించారు. నూటికి 13 మందికి పింఛన్లు ఇచ్చే ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని చెప్పుకొచ్చారు. మిగతాది 2లో...



# మరోమారు రాష్ట్రవ్యాప్తంగా
# పాదయాత్ర

## కూటమి అక్రమాలను ఎండగట్టడమే లక్ష్యం
### -వైసీపీ యూత్ వింగ్‌తో భేటీలో జగన్ ప్రకటన



అమరావతి,**గుడివాడ మెయిల్, జూలై 1:** మరోమారు రాష్ట్రంలో పాదయాత్ర చేపట్టి అధికార కూటమి ప్రభుత్వాన్ని నిలదీస్తానని వైకాపా అధినేత జగన్ ప్రకటంచారు. 2019 ఎన్నికల్లో వైసీపీ అఖండ మెజారిటీతో గెలవడానికి ప్రధాన కారణాల్లో వైఎస్ జగన్ సుదీర్ఘ పాదయాత్ర ఒకటి అని నిస్సందేహంగా చెప్పచ్చు. 3 వేల 648 కిలోమీటర్ల మేర 341 రోజులు జరిగిన ఈ పాదయాత్ర ఒక ట్రెండ్ సెట్టర్ అని చెప్పాలిమిగతాది 2లో...

## వ్యక్తిత్వ వికాస నిపుణుడు బీవీ పట్టాభిరామ్ కన్నుమూత

- సోమవారం రాత్రి గుండెపోటుతో ఆకస్మిక మరణం
- హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచిన పట్టాభిరామ్
- ప్రముఖ ఇంద్రజాలికుడిగా, సైకాలజిస్టుగా గుర్తింపు



2లో

# నం.1 రాష్ట్రంగా ఏపీ

- బీజేపీ కొత్త రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ ఆకాంక్ష
- సీనియర్ నాయకుల సమక్షంలో బాధ్యతలు
- బాధ్యతలు అప్పగించిన పురందేశ్వరి





అమరావతి, **జూలై 01 ( రిపబ్లిక్ న్యూస్ ) :**
ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా ఉండాలని బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆకాంక్షించారు. రాష్ట్రం మరోసారి విభజన గాయాలకు గురికాకుండా మన సంస్కృతి, సంప్రదాయాలు, భాష, వారసత్వంపై ప్రతి ఒక్కరిలోనూ చైతన్యం రావాలనీ, 'ఇది నాది' అనే భావన పెరగాలనీ ఆయన సూచించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షునిగా మాధవ్ పేరును కర్ణాటక బీజేపీ ఎన్నికల పరిశీలకుడు, బెంగళూరు ఎంపీ పీసీ మోహన్ మంగళవారం అధికారికంగా ప్రకటించారు.మిగతాది 2లో...

## సింగయ్య మృతి కేసులో
# జగన్‌కు ఊరట

రెండు వారాలపాటు చర్యలు నిలిపివేత
హైకోర్టు ఆదేశాలు



2లో

## కేసీఆర్ సంతకాలే
# మరణ శాసనం..

## తెలంగాణ జలాల విషయంలో వెనక్కి తగ్గేది లేదు: రేవంత్ రెడ్డి

- ప్రజాభవన్‌లో 'గోదావరి-బనకచర్ల'పై ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- తెలంగాణ జలాల విషయంలో రాజీపడేది లేదని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి రేవంత్
- రాష్ట్ర నీటి హక్కుల కోసం రాజకీయంగా, న్యాయపరంగా పోరాడతామని వెల్లడి
- ఏపీ ప్రాజెక్టులు పూర్తి చేసుకుంటుంటే తెలంగాణ ప్రాజెక్టులు పట్టించుకోలేదని వ్యాఖ్య

2లో





## కార్యకర్తల త్యాగం వల్లే
# ఈ స్థాయికి...

## కలిసికట్టుగా పార్టీ విజయానికి కృషి

బిజెపి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రామచంద్రరావు





2లో

## పేదలను ఆదుకునేలా
# పేదల సేవలో కార్యక్రమం

(మొదటి పేజీ తరువాయి)సూపర్ సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు మరోసారి స్పష్టం చేశారు. ఏపీని పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చామని.. విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తామని అన్నారు. గతంలో వ్యవస్థలన్నీ పడకేశాయని, ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నదని వ్యాఖ్యానించారు. 'అభివృద్ధి చేస్తాం.. సంపద సృష్టిస్తాం.. ఆదాయం పెంచుతామని' వెల్లడించారు. పెరిగిన ఆదాయం పేదలకు పంచి అభివృద్ధికి ఖర్చు పెడతామని చెప్పుకొచ్చారు. తన తల్లి పడిన కష్టం ఏ మహిళకూ ఉండకూడదని ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు చంద్రబాబు. ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇస్తున్నామని వివరించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. పింఛన్లు ఇచ్చేటప్పుడు ఉద్యోగులు సేవా భావంతో ఉండాలని సూచించారు. పింఛన్ల పంపిణీలో పేదవారిని చులకనగా చూస్తే సహించనని హెచ్చరించారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కష్టపడుతున్నానని తెలిపారు. మానవత్వంతో దివ్యాంగుల కోసం 12 రెట్లు పింఛన్లు పెంచామన్నారు. రాజకీయ ముసుగు వేసుకొని ప్రజాధనాన్ని దోచుకుంటే సహించనని వార్నింగ్ ఇచ్చారు. ఎన్డీయే కార్యకర్తలు దగ్గరుండి మరీ లబ్దిదారులకు పింఛన్ల పంపిణీ పరిశీలించాలని ఆదేశించారు. 'డ్రగ్స్, గంజాయి విక్రయించే వారి తాట తీస్తా. ఆడబిడ్డపై చేయివేసే వారికి అదే చివరి




రోజు. రౌడీయిజాన్ని సహించను' అని తీవ్రంగా హెచ్చరించారు. 'సాధారణ కుటుంబంలో పుట్టి దేవుని కృప వల్ల అంచెలంచెలుగా అభివృద్ధి చెందాం. డాక్టర్ అంబేద్కర్ సాధారణ కుటుంబం నుంచి జన్మించి తరతరాలు గుర్తుండే రాజ్యాంగాన్ని రచించారు. లక్ష బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్నాం. రూ.10లక్షల కోట్ల అప్పులు తీర్చాలని' అన్నారు. పోలవరాన్ని వైసీపీ భ్రష్టుపట్టించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరాన్ని 2027కి పూర్తి చేసే అదృష్టం దేవుడు తనకే ఇచ్చారన్నారు. డిసెంబర్ నాటికి డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తి అవుతుందన్నారు. గోదావరి పుష్కరాలు మూడోసారి తానే చేయబోతున్నానని.. కనీవినీ ఎరగని రీతిలో గోదావరి పుష్కరాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.రాజకీయాల్లోకి రౌడీలు వస్తున్నారని



చంద్రబాబు మండిపడ్డారు. పాయకరావుపేట హాస్టల్‌లో సరిగ్గా భోజనం పెట్టని ఉద్యోగులను సస్పెండ్ చేశామన్నారు. వివేకా మృతిపై ఆయన కుమార్తె అనుమానం వ్యక్తం చేస్తే గొడ్డలి పోటుగా నిర్ధారించామని అన్నారు. రౌడీషీటర్‌ను పలకరించటానికి జగన్ వెళ్లి రౌడీయిజం చేశారని ఫైర్ అయ్యారు. జగన్ కారు కిందపడి చనిపోతే కుక్కను లాగినట్టు పక్కన లాగి పాడేశారన్నారు. 'నా జీవితంలో నేను ఎక్కడా ఎవర్ని కొట్టలేదు, నాపై కేసులు లేవు. ప్రజలను కాపాడేందుకు నేరస్తులతో రాజకీయ పోరాటం చేస్తున్నా. నేరస్తులకు ఓటు వేసి గెలిపిస్తారా' అని సీఎం ప్రశ్నించారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఆగస్టు 15 నాటికి నూరు శాతం సేవలు అందిస్తామన్నారు. గతేడాది కంటే ఈ ఏడాది తలసరి ఆదాయం రూ.30వేలు పెంచామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# మరోమారు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర

**(మొదటి పేజీ తరువాయి)**

ఈ పాదయాత్రకు వచ్చిన రెస్పాన్స్ అప్పట్లో దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ అయ్యింది. ఇప్పుడు మళ్ళీ అదే సీన్ రిపీట్ కానుందని తెలుస్తోంది. 2029 ఎన్నికలకు ముందు మరోసారి పాదయాత్ర చేస్తానని ప్రకటించారు జగన్. మంగళవారం తాడేపల్లిలో వైసీపీ యూత్ వింగ్ తో భేటీ అయినా జగన్ ఈమేరకు సంచలన నిర్ణయం ప్రకటించారు. యూత్ వింగ్ పార్టీలో క్రియాశీలకమైందని.. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని నిలదీయడంలో యువతది కీలక పాత్ర అని అన్నారు జగన్. పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని.. లీడర్లుగా ఎదిగేందుకు ప్రతిపక్షంలో ఉన్నప్పుడే గొప్ప అవకాశం ఉంటుందని అన్నారు జగన్. వచ్చే ఎన్నికలకు ముందు ఎలాగో తన పాదయాత్ర ఉంటుందని.. అప్పుడు సోషల్ మీడియా యాక్టివిస్టులు ప్రతి ఒక్కరిని పేరుపేరునా పిలిచి కలుస్తానని అన్నారు జగన్. పార్టీ పెట్టిన కొత్తలో అందరూ కొత్తవాళ్లే అని.. అప్పట్లో పార్టీలో తాను, తన తల్లి మాత్రమే ఉన్నారని, తన



మీద వ్యక్తిగతంగా అభిమానం ఉన్నవాళ్లు పార్టీలోకి వచ్చారని జగన్ అన్నారు. పార్టీ పెట్టడంతోనే తన ప్రస్థానం మొదలైందని.. ఎన్ని కష్టాలు వచ్చినా.. విలువలు, విశ్వసనీయతకే పెద్దపీట వేశానని అన్నారు. రాజకీయంగా ఇబ్బందులు వచ్చినా రాజీ పడలేదని.. ఉప ఎన్నికల్లో దేశంలోనే అత్యధిక మెజార్టీ తనకు వచ్చిందని అన్నారు. పార్లమెంటులో ప్రతి సభ్యుడూ తనవైపు చూసే పరిస్థితి ఉండేదని.. దాన్ని జీర్ణించుకోలేక తనమీద పగబట్టారని అన్నారు జగన్. 18 మంది ఎమ్మెల్యేలు పార్టీలోకి వస్తే వాళ్లందరిచేతా రాజీనామా చేయించానని.. ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించామని అన్నారు. ఆ ఉప ఎన్నికల్లో తెలుగుదేశం, కాంగ్రెస్ కాంగ్రెస్ కలిసి పోటీచేశాయని గుర్తు చేశారు. 2014లో 67 మందితో గెలిచామని.. గెలిచిన 67 మందిలో 23 మందిని చంద్రబాబు లాక్కున్నారని అన్నారు. దేవుడి స్క్రిప్ట్ ప్రకారం 2019 ఎన్నికల్లో వాళ్ళు లాక్కున్న 23 సీట్లకే పరిమితమయ్యారని అన్నారు జగన్. ప్రజలకు అందుబాటులో ఉండడం చాలా ముఖ్యమని.. ప్రజలకు సమస్య వచ్చినప్పుడు ప్రజలకు తోడుగా నిలబడాలని.. మంచి పలకరింపు అన్నదికూడా చాలా ముఖ్యమని.. ఇవి చేయగలిగితే.. లీడర్‌గా ఎదుగుతారని అన్నారు జగన్. మళ్ళీ పాదయాత్ర ఉంటుందని వైఎస్ జగన్ ప్రకటించడంతో వైసీపీ శ్రేణుల్లో ఉత్సాహం రెట్టింపయ్యింది. ఈసారి వైసీపీ అధికారంలోకి రావడం ఖాయమని.. జగన్ 2.0 లోడింగ్ అంటూ కామెంట్ చేస్తున్నారు వైసీపీ శ్రేణులు.

# కేసీఆర్ సంతకాలే మరణ శాసనం..

**హైదరాబాద్, జూలై 01 ( రిపబ్లిక్ న్యూస్ ) :**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు 2015లో చేసిన సంతకాలే తెలంగాణ నీటి హక్కులకు మరణశాసనంగా మారాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్ర జలాల విషయంలో ఏమాత్రం రాజీపడే ప్రసక్తే లేదని, తెలంగాణ హక్కుల సాధన కోసం రాజకీయంగా, సాంకేతికంగా, న్యాయపరంగా పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం ప్రజాభవన్‌లో 'గోదావరి-బనకచర్ల' అంశంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీరుపై రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "పదేళ్ల పాటు నీటిపారుదల శాఖను కేసీఆర్, హరీశ్ రావులే చూశారు. వారే రాష్ట్ర నీటి హక్కులను కాపాడతారని ప్రజలంతా భావించారు. కానీ దురదృష్టవశాత్తు వారి నిర్ణయాల వల్లే తెలంగాణకు తీరని నష్టం జరిగింది" అని ఆయన అన్నారు.కృష్ణా జలాల్లో మొత్తం 811 టీఎంసీలకు గాను తెలంగాణకు కేవలం 299 టీఎంసీలు చాలని, మిగిలిన 68 శాతం నీటిని ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని 2015లో వారే సంతకాలు చేశారని రేవంత్ ఆరోపించారు.కృష్ణా నది పరివాహక ప్రాంతం ప్రకారం చూస్తే వాస్తవానికి తెలంగాణకే ఎక్కువ నీటి వాటా దక్కాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభమైన ప్రాజెక్టులను గత పదేళ్లలో పట్టించుకోకపోవడం వల్లే రాష్ట్రానికి కేటాయించిన 299 టీఎంసీల నీటిని కూడా పూర్తిగా వాడుకోలేని దయనీయ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు.

ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం తమ ప్రాజెక్టులను పూర్తిచేసుకొని నీటిని తరలించుకుపోతోందని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని, నీటి హక్కుల పరిరక్షణలో వెనకడుగు వేసేది లేదని ఆయన తేల్చిచెప్పారు.

# సింగయ్య మృతి కేసులో జగన్‌కు ఊరట
## రెండు వారాలపాటు చర్యలు నిలిపివేత
## హైకోర్టు ఆదేశాలు

అమరావతి,**గుడివాడ మెయిల్, జూలై 1:**

సింగయ్య మృతి ఘటనలో వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డికి ఊరట దక్కింది. జగన్‌తో పాటు ఇతరులపై నమోదైన కేసులో ఏపీ హైకోర్టు రెండు వారాలపాటు స్టే విధించింది. ఈ కేసులో రెండు వారాల పాటు తదనంతర చర్యలు తీసుకోవద్దని పోలీసులకు న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసును కొట్టివేయాలంటూ జగన్ దాఖలు చేసిన పిటిషన్ మంగళవారం హైకోర్టులో విచారణకు వచ్చింది. తమ వద్ద ఉన్న వీడియో ఆధారాలు, ఇతర సాక్ష్యాలు కోర్ట్ ముందు ఉంచేందుకు రెండు వారాలు సమయం కావాలని కోర్టును అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ కోరారు. అయితే ఇప్పటికే ఈ కేసును బీఎన్ఎస్ కింద 105 సెక్షన్‌కు మార్చారని పిటిషనర్ తరఫు న్యాయవాదులు వాదించారు. అందువల్ల తదనంతర చర్యలు, అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలని కోర్టును జగన్ తరఫు న్యాయవాదులు కోరారు. దీంతో రెండు వారాల పాటు తదనంతర చర్యలపై హైకోర్టు స్టే విధించింది. కాగా, ఇటీవల మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి.. పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల పర్యటన సందర్భంగా సింగయ్య అనే వృద్ధుడు మృతిచెందాడు. జగన్ ప్రయాణిస్తున్న కారు కిందపడి ప్రాణాలు కోల్పోయాడు. తొలుత జగన్ కాన్వాయ్ వాహనం ఢీకొని వృద్ధుడు చనిపోయాడని వార్తలు వచ్చినప్పటికీ నాలుగు రోజుల తర్వాత జగన్ కారు కిందే సింగయ్య పడిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ క్రమంలో జగన్ సహా పలువురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో హైకోర్టును జగన్ ఆశ్రయించారు. తమపై పెట్టిన కేసును కొట్టివేయాలంటూ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు రెండు వారాలపాటు స్టే విధించింది.

# నం.1 రాష్ట్రంగా ఏపీ

ఎన్నిక నిర్వాహకుడు, ఎంపీ పాకా సత్యనారాయణ ధ్రువీకరణ పత్రం అందజేయగా.. పురందేశ్వరి పార్టీ జెండా మాధవ్ చేతికి అందజేసి బాధ్యతలు బదిలీ చేశారు. ఈ సందర్భంగా విజయవాడలో ఏర్పాటు చేసిన సంఘటనా పర్వ్‌లో మాధవ్ మాట్లాడారు. రాష్ట్ర అధ్యక్ష పదవి తనకు బాధ్యత అని, ఒక చేత్తో బీజేపీ జెండా, మరో చేత్తో ఎన్డీఏ అజెండాతో పనిచేస్తానని తెలిపారు. "రాష్ట్రంపై అభిమానం, భాషపై మమకారం ఏర్పరచుకొని జాతీయ స్ఫూర్తితో ప్రతి ఒక్కరం ముందడుగు వేయాల్సిన బాధ్యత ఉంది. గత వైసీపీ పాలనలో రాష్ట్రంలో భాషతో పాటు రాజధాని కూడా అన్యాయానికి గురైంది. అమరావతి రాజధానిగా ఏడాదిగా సుపరిపాలన జరుగుతోంది. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విశాఖలో యోగాంధ్ర నిర్వహించి ప్రపంచం ఆరోగ్యంగా ఉండేలా ప్రయత్నం చేశారు. ఒకప్పుడు ఒడిసా, కర్ణాటకతో పోల్చితే ఏపీలోనే బీజేపీ బలంగా ఉండేదనే విషయాన్ని ప్రధాని విశాఖ పర్యటన సందర్భంగా గుర్తుచేశారు. రాష్ట్రంలో పార్టీని బలమైన శక్తిగా కార్యకర్తలు గర్వపడే స్థాయికి చేరుస్తాను. ఎమర్జెన్సీ గాయానికి యాభై ఏళ్లు వచ్చేనాటికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని అయ్యాను. ఇదే సమయంలో ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి వందేళ్లు కావడం ఆనందంగా ఉంది." అని మాధవ్ అన్నారు.

**మాధవ్‌కు సీఎం శుభాకాంక్షలు**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన పీవీఎన్ మాధవ్‌కు సీఎం చంద్రబాబు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతల్లో రాణించాలని ఆకాంక్షించారు. కూటమి పార్టీల సమన్వయం, పరస్పర సహకారంతో రాష్ట్రాభివృద్ధికి పాటు పడుదామని సూచించారు. మంత్రి లోకేశ్ కూడా మాధవ్‌కు అభినందనలు తెలియజేశారు.

# ప్రజల ఆయుష్షు 85 ఏళ్లకు పెరగాలి
## మాతా, శిశు మరణాలు తగ్గించేందుకు ప్రణాళికలు
## వైద్యులపై దాడులు సరికాదు:మంత్రి సత్యకుమార్




అమరావతి, జూలై 1 రాష్ట్ర ప్రజల సగటు ఆయుష్షను ప్రస్తుతం ఉన్న 71ఏళ్ల నుంచి 85ఏళ్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ అన్నారు. ప్రసవకాల మాతృ మరణాలను 45 నుంచి ఐదుకు, శిశు మరణాలను 24 నుంచి రెండుకు తగ్గించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మంగళవారం విజయవాడలోని ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని, ప్రసంగించారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతికి, ప్రజల ఆరోగ్యానికి అవినాభావ సంబంధం ఉందని చెప్పారు. ప్రజారోగ్య పరిరక్షణకు నిరంతరం శ్రమించే వైద్యులను అందరూ గౌరవించాలని కోరారు. ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో వైద్యుల పాత్ర కీలకమని, ఈ దిశగా ప్రజాసేవ పట్ల చిత్తశుద్ధి, అంకితభావంతో పని చేస్తున్న వైద్యులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. రోగుల ప్రాణాలు కాపాడేందుకు ఆఖరి క్షణం వరకు శ్రమించే వైద్యులపై దాడులు, జులుం చేయడం సరికాదన్నారు. చికిత్సలో నిర్లక్ష్యం జరిగిందని భావిస్తే ప్రభుత్వం, ఆస్పత్రి యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. ప్రభుత్వాస్పత్రుల్లో వైద్య సిబ్బం ది పనితీరుపై నిఘా పెంచామని, ప్రజారోగ్యం విషయంలో నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గత ప్రభుత్వ నిర్వాకంతో గాడితప్పిన ప్రజారోగ్య రంగాన్ని కూటమి ప్రభుత్వం మొదటి ఏడాది పాలనలో తిరిగి పట్టాలెక్కించిందని వివరించారు. 'జాతీయ వైద్యుల దినోత్సవం' సందర్భంగా వివిధ విభాగాల్లో విశిష్ట సేవలు అందించిన పది మంది వైద్యులను మంత్రి సత్కరించారు. ప్రముఖ న్యూరాలజిస్టు డాక్టర్ పద్మశ్రీవాత్సవ, డీఎంఈ, ప్రముఖ శస్త్రచికిత్స వైద్య నిపుణుడు డాక్టర్ నరసింహంకు ఉత్తమ వైద్యులుగా అవార్డులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఏపీఎంసీ చైర్మన్ శ్రీహరిరావు, ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ వీసీ పి.చంద్రశేఖర్, రిజిస్ట్రార్ రాధిక రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# వ్యక్తిత్వ వికాస నిపుణుడు బీవీ పట్టాభిరామ్ కన్నుమూత
## సోమవారం రాత్రి గుండెపోటుతో ఆకస్మిక మరణం
## ప్రముఖ ఇంద్రజాలికుడిగా, సైకాలజిస్టుగా గుర్తింపు

**హైదరాబాద్, జూలై 01 ( రిపబ్లిక్ న్యూస్ ) :**ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి బీవీ పట్టాభిరామ్ (75) కన్నుమూశారు. సోమవారం రాత్రి హైదరాబాద్‌లో ఆయన గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. తన మాటలతో లక్షలాది మందిలో స్ఫూర్తి నింపిన పట్టాభిరామ్ ఆకస్మిక మరణం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది.బీవీ పట్టాభిరామ్ కేవలం వ్యక్తిత్వ వికాస నిపుణుడిగానే కాకుండా, పేరుగాంచిన ఇంద్రజాలికుడిగా, మానసిక నిపుణుడిగా కూడా తెలుగు ప్రజలకు సుపరిచితులు. అనేక పుస్తకాలు, టెలివిజన్ కార్యక్రమాలు, వేలాది ప్రసంగాల ద్వారా ఆయన సమాజంలో సానుకూల దృక్పథాన్ని పెంపొందించేందుకు విశేష కృషి చేశారు. క్లిష్టమైన మానసిక శాస్త్ర అంశాలను సైతం సామాన్యులకు అర్థమయ్యేలా సులభమైన శైలిలో వివరించడం ఆయన ప్రత్యేకత.



# ఎందరో కార్యకర్తల త్యాగం వల్లే ఈ స్థాయికి...

**హైదరాబాద్, జూలై 01 ( రిపబ్లిక్ న్యూస్ ) :**

ఎంతో మంది కార్యకర్తల త్యాగాల ఫలితంతోనే బీజేపీ ఈ స్థాయికి చేరుకుందని బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. తనకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వడం గర్వంగా భావిస్తున్నాను.. ప్రతి కార్యకర్త గర్వించాలి.. అందరం కలిసికట్టుగా పని చేద్దాం అని పిలుపునిచ్చారు. తాను పేరుకే అధ్యక్షుడిని.. నేనెప్పటికీ కార్యకర్తనే.. మీ సేవకుడినే పేర్కొన్నారు. పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాక మంగళవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. కిషన్ రెడ్డి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ.. కార్యకర్తలే ఈ పార్టీకి నిజమైన సారథులు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జనసంఘ్ అభ్యర్థి పోటీ చేస్తే వెయ్యి ఓట్లు మాత్రమే వచ్చాయి.. కమ్యూనిస్టుపార్టీ గెలిచింది.. ఆనాడు జనసంఘ్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు టపాసులు కాల్చారు.. ఇదేందని కమ్యూనిస్టులు అడిగితే గత ఎన్నికల కంటే ఎక్కువ ఓట్లు వచ్చాయని సంబురాలు చేసుకుంటున్నామని చెప్పారు.. ఇవాళ అదే ఉత్సాహంతో తెలంగాణలో 8 ఎమ్మెల్యే, 8 ఎంపీ, 3 ఎమ్మెల్సీ సీట్లను కైవసం చేసుకున్నామని రామచందర్ రావు తెలిపారు. అయితే, పార్టీ కోసం సైకిల్ పై రాష్ట్రమంతటా తిరుగుతూ ఎంతో కష్టపడ్డామని టీబీజేపీ చీఫ్ రామచందర్ రావు పేర్కొన్నారు. బీజేపీ ఈ స్థాయికి వచ్చిందంటే.. ఎంతో మంది కార్యకర్తలు, నాయకులు త్యాగాలున్నాయి.. మీ చెమట కష్టంతోనే బీజేపీ ఎదిగింది.. అందరి ఆశీస్సులతో నేను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికవడం గర్వంగా ఉంది.. ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. నక్సలైట్ల తూటాలకు బలైన బీజేపీ నాయకుల బలిదానాల వల్లే పార్టీ ఈ స్థాయికి ఎదిగింది.. బీజేపీ మాస్ క్యాడర్ పార్టీ, సిద్ధాంత బలమున్న పార్టీ.. కలిసికట్టుగా గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరేద్దామని తెలిపారు. బీజేపీలో కొత్త, పాత అనే పంచాయతీ లేదు.. నది ప్రవహించాలంటే కొత్త నీరు రావాల్సిందే అన్నారు. తెలంగాణ యువత రాజకీయాల్లోకి రావాల్సిందే అని రామచందర్ రావు పిలుపునిచ్చారు. ఇక, యువకులారా.. మహిళలారా.. బీజేపీలోకి రండి అంటూ రామచందర్ రావు పిలుపునిచ్చారు. 33 శాతం రిజర్వేషన్ల ఆమలుతో మహిళలకు ఎన్నో అవకాశాలు రాబోతున్నాయి.. తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు.. పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు గెలుపే లక్ష్యంగా పని చేస్తాను.. బీఆర్ఎస్, కాంగ్రెస్ వాట్సాప్ యూనివర్శిటీలను పెట్టుకుని ఫేక్ న్యూస్ ను ట్రోలింగ్ చేస్తున్నారు.. స్వామి వివేకానంద చెప్పిన మాటలను గుర్తు తెచ్చుకుని పోరాడుదాం.. మీకు దమ్ముంటే.. నేరుగా ఎదురుగా పోరాడదాం.. నేను క్రిమినల్ లాయర్ ను.. ఫేక్ న్యూస్ సూత్రధారులను బోనులో నిలబెట్టేందుకూ వెనుకాడనని తేల్చి చెప్పారు. రామచంద్రరావు సౌమ్యుడినే.. యుద్ధంలోకి దిగితే యోధుడినే.. కత్తి దూయడంలో ముందుంటానని చెప్పుకొచ్చారు. ఇక, తెలంగాణ ప్రజల తరపున అలుపెరుగని పోరాటం చేస్తానని తెలంగాణ కమలం పార్టీ అధినేత తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా, బీఎల్ సంతోష్ తదితరులు నాయకత్వంలో వారి సహకారంతో ముందుకెళ్తామన్నారు. 14 కోట్ల సభ్యత్వాలతో ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా భాజపా ఉంది. అలాంటి రాజకీయ పార్టీ రాష్ట్ర శాఖకు అధ్యక్షుడినయ్యా. తెలంగాణ అధ్యక్షుడిగా నన్ను ప్రకటించడం గర్వంగా భావిస్తున్నా. కార్యకర్తగానే పనిచేస్తా. పార్టీలో నాయకులంతా సమష్టిగా పనిచేస్తారు. కొత్తపాత తేడా లేదు.. ఎవరైనా భాజపాలో చేరినప్పటి నుంచే పార్టీ వ్యక్తులు. కొత్తనీరు రావాలి. యువత, మహిళలు భాజపాలో చేరాలి. పార్టీని బలపరచాలి. స్థానిక ఎన్నికల్లో విజయం సాధించాలి. కాంగ్రెస్ పార్టీ ఫేక్ న్యూస్ యూనివర్సిటీ నడుపుతోంది. భాజపా నేతలను ట్రోల్ చేస్తున్నారు. రామచందర్‌రావు సౌమ్యుడు కాదు. 14 సార్లు జైలుకు వెళ్లి వచ్చా. విద్యార్థుల కోసం పోరాడి పోలీసుల దెబ్బలు తిన్నాను. ప్రజాస్వామిక పద్ధతిలో ప్రభుత్వంపై పోరాటం చేస్తాను. తెలంగాణ ప్రజల కోసం పోరాడతాను. ప్రజలు, కార్యకర్తలు, నేతలు కలిసి రావాలి' అని రామచందర్‌రావు అన్నారు. కార్యక్రమంలో కిషన్ రెడ్డి, లక్ష్మణ్, ఈటెల, డికె అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వారాధయ్య స్వామివారి ఏకాదశి మహోత్సవాలు

## శ్రీ వారాధయ్య స్వామి డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహణ





**శ్రీ సత్య సాయి, ప్రతినిధి, జూలై 01 ( రిపబ్లిక్ న్యూస్ ) :** ప్రకృతి వనంలో సు విశాలమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో భక్తుల కొంగుబంగారమై కొలువున్న వారాధయ్య కొండపై వెలసిన బహు ప్రాచీన పురాతన శ్రీ శ్రీ శ్రీ వారాధయ్య స్వామి దేవాలయంగా జిల్లాలో ప్రసిద్ధిగాంచింది. అనునిత్యం స్మరిస్తే ప్రతి నిత్యం బాధలు తొలగిపోతాయి. భక్తుల హృదయాలలో నిరంతరం కొలువై ఉండి భక్తులను ఆశీర్వదించే మహా మహిమాన్వితుడుగా పేరొందిన అంజనా సుతుడు, వారాదయ్య కొండపై వారాధయ్య స్వామిగా భక్తులకు దర్శనమిస్తాడు. ఆషాడ శుద్ధ ఏకాదశి పర్వదినములలో పాల్గొని తరించు వారికి అనుగ్రహిస్తాడు.శ్రీ సత్యసాయి జిల్లాలోని కనగానపల్లి మండలంలో కోనాపురం గ్రామ సమీపంలో కొండపై వెలిసిన శ్రీశ్రీశ్రీ వారాధయ్య స్వామివారి ఏకాదశి మహోత్సవాన్ని శ్రీ వారాధయ్య స్వామి డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 06- 07- 2025 నుండి మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించనున్నారని సొసైటీ సభ్యులు తెలిపారు.ఇంటి నెలపేల్పు దేవుడుగా కొలిచే భక్తులకు

కొంగు బంగారమై కొలువై ఉన్నాడు. ఉమ్మడి జిల్లాలలోనే కాక రెండు తెలుగు రాష్ట్రాల నుంచి, కర్ణాటక నుంచి ప్రతి సంవత్సరం నిర్వహించే స్వామివారి మహోత్సవాల్లో వేల సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. ఇంటి దేవునిగా కొలిచే భక్తులు , దేవుని కాపులు , ఏటా జరిగే మహోత్సవాల ముందు తమ గృహాలకు రంగులు వేయించి, ఇంటిని అలంకరించుకొని , ప్రతి ఇంటిలో కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను కొని ఒక పండుగ వాతావరణంలో వారాధయ్య స్వామివారి మహోత్సవాలకు ఆరోజు స్నానమాచరించి నూతన వస్త్రాలను అలంకరించుకొని స్వామివారి



మహోత్సవం రోజున భక్తిశ్రద్ధలతో ప్రజలు ఋత్వికులచే నిర్వహించే ప్రత్యేక తొలి పూజా కార్యక్రమాలలో పాల్గొంటారు. ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈ కార్యక్రమంలో ఆలయ సొసైటీ ఆధ్వర్యంలో ప్రత్యేక తొలి పూజా కార్యక్రమాలు ఉదయం 7 గంటలకు అఖండ దీపోత్సవం వెలిగిస్తారు. వారాధయ్య స్వామి తొలి పూజకు దీపారాధనతోనే ఈ కార్యక్రమాలు మొదలవుతాయి. మహోత్సవ కార్యక్రమాలు జరిగిన మూడు రోజులు మధ్యాహ్నం 12 గంటల సమయానికి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. అనంతరం రాత్రి 8 గంటల సమయానికి స్వామి వారి కీర్తనలు, భజనలు నిర్వహిస్తారని ఆలయ సొసైటీ సభ్యులు తెలిపారు. సోమవారం ఆంజనేయ స్వామి వారికి మలి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహిస్తారు. అనంతరం ఆ అంజనా



సుతుడుకి మహా మంగళహారతి ఇచ్చి భక్తులకు తీర్థ ప్రసాదములను అందజేస్తారని ఆలయ సొసైటీ సభ్యులు తెలియజేశారు. శ్రీ ఆంజనేయ స్వామి ఏకాదశి మహోత్సవ సందర్భంగా భక్తులు భక్తాధులు ప్రజలు పాల్గొని దేవుని కృప అనుగ్రహించగలరని మనవి చేస్తూ మహోత్సవ కార్యక్రమంలో అందరూ ఆహ్వానితులేనని సొసైటీ సభ్యులు తెలిపారు.





# నియోజకవర్గ వైసీపీ విస్తృత స్థాయి సమావేశం

## చంద్రబాబు జగన్నామ స్మరణం చేస్తూ నిద్రపోలేదు









**అనంతపురం, గుంతకల్లు, జూలై 01 ( రిపబ్లిక్ న్యూస్ ):** గుంతకల్లులో వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో పోస్టర్లు ఆవిష్కరించిన వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి శైలజానాథ్ తదితరులు పాల్గొన్నారు. చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ..'కార్యక్రమంపై అవగాహన కల్పించారు. చంద్రబాబుకు నిద్రలేక జగన్నామస్మరణం చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

**రానున్న ఎన్నికల్లో వైసీపీ గెలవడమే లక్ష్యంగా పని చేయాలి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి**

గుంతకల్లులో ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీ అధికారంలోకి వస్తుంది. 2029లో అధికారంలోకి రాగానే పొలిటికల్ గవర్నెన్స్ ఉంటుంది. ఇది జగన్ మాట.అధికారం కోసం కాదు.. ప్రజలకు మంచి చేయడం కోసం మన పార్టీని అధికారంలోకి తీసుకురావాలి.2024 ఎన్నికల్లో మనకు 40 శాతం ఓట్లు వచ్చాయి. 11 సీట్లే వచ్చాయి. కానీ ఎక్కడా కుంగిపోలేదు. ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నాం. రైతాంగం సమస్యలు, విద్యుత్ చార్జీల పెంపు, ఫీజురీయింబర్స్‌మెంట్ కోసం ఆందోళనలు చేశామన్నారు.ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం.. అధికారంలోకి వచ్చాక వెన్నుపోటు పొడవడం చంద్రబాబుకు అలవాటు. కూటమి విజయం సాధించి ఏడాది పూర్తయిన సందర్భంగా చంద్రబాబు మోసాలను వివరిస్తూ "వెన్నుపోటు దినం" కూడా చేశామని తెలిపారు.చంద్రబాబు ఎన్నికల ముందు సూపర్ సిక్స్‌తో పాటు 143 హామీలు ఇచ్చారు. ఈ పథకాల విలువ అక్షరాలా రూ.81 వేల కోట్లు. ఏడాదిగా ఈ ప్రభుత్వం ప్రజలకు రూ.81 వేల కోట్లు బకాయి ఉంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేయడం వల్లే తల్లికి వందనం పథకాన్ని అమలుల్లోకి తెచ్చారు. అది కూడా పూర్తి స్థాయిలో అందించలేదన్నారు.హామీలపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారు. చంద్రబాబుకు జగన్ ఫోబియా పట్టుకుంది. అందుకే జగన్‌ను, వైఎస్ఆర్‌సీపీని భూస్థాపితం చేస్తానంటున్నాడు. పడుకున్నా.. నిద్రలేచినా చంద్రబాబుకు జగనే గుర్తుకొస్తున్నాడు. జగన్నామస్మరణ చేయనిదే చంద్రబాబుకు పొద్దుగడవదు. కేసులుకు ఎవరూ భయపడొద్దు.. గుంతకల్లు ఎమ్మెల్యే జయరాం గతంలో జగన్ మంత్రివర్గంలో పని చేశారు. కానీ నేడు వైసీపీ కార్యకర్తలను బెదిరిస్తున్నారు. జయరాంను కర్నూలులో కొడితే గుంతకల్లులో పడ్డారు. ఇక్కడ కొడితే ఆలూరు కాదు.. రాజకీయంగా ఎక్కడా స్థానం ఉండదు. కార్యకర్తలు ఎవరూ భయపడొద్దు. విభేదాలు ఉంటే పక్కన పెట్టండి. పోలీసుల బెదిరింపులకూ ఎవరూ భయపడొద్దు. చట్టం అందరికీ వర్తిస్తుందన్నారు.ప్రజాస్వామ్యపద్ధతిలో ఎంతవరకైనా వెళ్తాం. అధికార పార్టీ నేతలు పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని వెళ్తున్నారు. భవిష్యత్‌లో పోలీసులపై కేసులు పెడతాం. మీరు చేసే అన్యాయాలపై కేసులు పెడతాం. మిమ్మల్ని కూడా కోర్టుకు లాగుతామని తెలియజేశారు.పోలీసులు మీ విధులను సక్రమంగా నిర్వర్తించండి. ఎస్పీ, డీఐజీలు చెప్పినట్టు పోలీసులు నడుచుకోవాలి. అంతేగానీ ఎమ్మెల్యేలు చెప్పినట్లు కాదు. రాష్ట్రంలో టీడీపీ ఎమ్మెల్యేలు మద్యం వ్యాపారాల్లో మునిగిపోతున్నారు. బెల్టు షాపులు విచ్చలవిడిగా పెట్టారు. చివరకు చిన్న పిల్లలను కూడా మద్యానికి బానిస చేస్తున్నారు. గుంతకల్లు నియోజకవర్గంలోని ఒక్కో మండలంలో ఒక్కో షాడో ఎమ్మెల్యేను పెట్టుకుని అధికారం చలాయిస్తున్నారు. కూటమి నాయకులు ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్ధానాలు ప్రజలకు వివరించాలి. జగన్ పాలనకు, చంద్రబాబుకు మధ్య తేడాను తెలియజేయాలి. జగన్ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ఈ ప్రభుత్వం అటకెక్కించింది. ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేయాలి. పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడానికి అందరూ పని చేయాలి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా మనమంతా కలిసికట్టుగా ముందుకెళ్లాలని అనంత పిలుపునిచ్చారు.

## ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం స్పందించకపోతే చలో విజయవాడ చేపడతాం

### -సిఐటియు నాయకులు






**అనంతపురం, కార్పొరేషన్ జూలై 01 ( రిపబ్లిక్ న్యూస్ )** మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర పిలుపుమేరకు దశల వారి ఆందోళనలో భాగంగా, నేడు స్థానిక నగరపాలక సంస్థ ఎదుట కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్, నగర అధ్యక్షులు వెంకటనారాయణ మాట్లాడుతూ, , కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం రోజులు అవుతున్న, 13000 మందికి పైగా ఉన్న ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వారికి ఇస్తున్న వేతనాలు 13 వేల రూపాయలతో కుటుంబాలను ఎలా పోషించుకుంటారని, ఇంటి అద్దెలు, విద్య,వైద్యం, అన్ని రకాల ఖర్చులు పెరిగిపోయాయని, ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి అనేకసార్లు తీసుకుపోయిన చర్చల పేరుతో కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న కోట్లాదిమంది ప్రజలకు, నిత్యం సేవలందిస్తున్నారని, వారి శ్రమను ఇప్పటికైనా గుర్తించి,ప్రభుత్వం తక్షణమే వేతనాలు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం, కల్పించి, చనిపోయినా, అనారోగ్య పాలైన కుటుంబాల్లో ఉద్యోగం కల్పించాలని, ఆఫ్కాస్ రద్దు చేయాలన్న నిర్ణయం ఉపసంహరించి,కార్మికులందరిని రెగ్యులర్ చేయాలని, డిమాండ్ చేశారు, లేనిపక్షంలో ఈనెల నాలుగో తారీఖున చలో విజయవాడ చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపాల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, మల్లికార్జున, సంజీవరాయుడు, నగర అధ్యక్ష కార్యదర్శులు ఓబుళపతి, మురళి, కోశాధికారి పోతులయ్య, హెల్త్ సెక్షన్ నాయకులు, లక్ష్మీనారాయణ,లక్ష్మీనరసమ్మ, ఎర్రి స్వామి, నాగేంద్ర, శివన్న, సుబ్బిరెడ్డి, మురళి, తులసి, అరుణ, వెంకటేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.ం

# ప్రభుత్వాసుపత్రిలో ఏ సమస్య ఉన్నా 8977769871కి కాల్ చేయండి

### 24%ఇ%7 రోగులకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

### ప్రజా సేవ సంబంధిత సమాచార వైద్యాధికారి ఫోన్ నెంబర్ల బ్రోచర్ల ఆవిష్కరణ

**అనంతపురం వైద్యం, జులై 01 ( రిపబ్లిక్ న్యూస్ ) :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో ప్రతి నిత్యం వందలాది మంది రోగులు, వారి అటెండర్లు వస్తుంటారు. అయితే అక్కడ ఓపీ దగ్గర నుంచి అడ్మిషన్, డిశ్చార్జిల వరకు ఎక్కడికి వెళ్లాలి. ఎవర్ని అడగాలి వంటి వాటి మీద అవగాహన లేక చాలా ఇబ్బందులు పడుతుంటారు. ఆసుపత్రిలో సరైన వైద్య సేవలు అందించకపోవడం, అపరిశుభ్రత, డబ్బులు అడగటం వంటివి కూడా ఎదురవుతుంటాయి. అయితే ఇలా సమస్యలు వచ్చినప్పుడు ఎవర్ని సంప్రదించాలని తెలియదని అందుకే ప్రత్యేకంగా ప్రజా సేవ సంబంధిత సమాచార వైద్యాధికారిని సంప్రదించే విధంగా ప్రభుత్వ ఆసుపత్రి యాజమాన్యం ఒక కంప్లైంట్ సెల్ ను ఏర్పాటు చేసినట్టు అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ప్రజా సేవ సంబంధిత సమాచార వైద్యాధికారి ఫోన్ నెంబర్ల బ్రోచర్లను ఆయన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్, ఆసుపత్రి అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ ఆత్మారామ్, ప్రొఫెసర్ శ్రీనివాస శౌరి, వైద్యులు సౌజన్య కుమార్, శివ కుమార్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు గంగారాం, సమాచార వైద్యాధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రిలో ఏ సమస్య ఉన్నా 8977769871కి కాల్ చేయాలన్నారు. ఇది మీకున్న సందేహాలను నివృత్తి చేయడంతో పాటు ఏవైనా ఫిర్యాదులు ఉన్నా స్వీకరిస్తారని చెప్పారు. 24%ఇ%7 రోగులకు ఈ సేవలు అందుబాటులో




ఉంటాయన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి వారికి ఎలాంటి ఇబ్బందులు కల్గించకుండా చేయాలన్న ఉద్దేశ్యంతోనే ప్రభుత్వాసుపత్రి యాజమాన్యం దీనిని తీసుకొచ్చినట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి వివరించారు. దీనిపై ఆసుపత్రిలో అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్యులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

## జులై 21 నుండి సెప్టెంబర్ 30 వరకు బ్యాంకింగ్ సేవలపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహణ

### ఎల్ డి ఎం నరేష్ రెడ్డి

**అనంతపురము, జూలై 01 ( రిపబ్లిక్ న్యూస్ )** రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో జులై 21 నుండి సెప్టెంబర్ 30 వరకు బ్యాంకింగ్ సేవలపై ప్రత్యేక కార్యక్రమం చేపడుతున్నామని జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ కార్యాలయం, అనంతపురం లీడ్ బ్యాంకు మేనేజర్ జి. నరేష్ రెడ్డి పేర్కొన్నారు.ప్రతి గ్రామానికి ఒక బ్యాంకు బాధ్యత వహిస్తుందని, ఖాతాలు లేని వారికి తెరిపించడం, ఖాతాలో ఉన్నా వినియోగంలో లేకపోతే వారికి ఈ కేవైసీ చేయించడం తదితర సేవలు అందిస్తారని తెలిపారు. ప్రధానమంత్రి సురక్ష బీమా, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన, రూపే కార్డు యాక్టివేషన్ గురించి అవగాహన కార్యక్రమాలను మంగళవారం జూలై 1న ఏ.నారాయణపురం మన్నిల గ్రామంలో నిర్వహించడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్నీల గ్రామ సర్పంచ్ త్రిలోక్, ఎల్ డి ఎం నరేష్ రెడ్డి, యుబిఐ మేనేజర్ ఫరూక్, కెనరా బ్యాంక్ మేనేజర్ హేమంత్, రూడ్ సిటీ డైరెక్టర్ విజయలక్ష్మి, ఫీల్డ్ ఆఫీసర్ కళ్యాణ్ చక్రవర్తి, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ భ్రమరాంబ, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



# యోగాంధ్ర పోటీలలో విజేతలైన విద్యార్థులను అభినందించిన కలెక్టర్





**కర్నూలు ప్రతినిధి జులై 0 1 (రిపబ్లిక్ న్యూస్)** జిల్లాస్థాయి యోగాంధ్ర పోటీలలో విజేతలైన 19 విద్యార్థులను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాష మంగళవారం కర్నూలులోని తన క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా మాట్లాడుతూవిద్యార్థులు ప్రతిరోజు దినందిక జీవితంలో యోగా సాధన అంతర్భాగం చేసుకోవాలని సూచించారు. ప్రతిరోజు విద్యార్థులు యోగ సాధన చేయడం కోసం ప్రత్యేకంగా సెంటర్ ను ఏర్పాటు చేస్తానని అన్నారు.ఆ దిశగా సంబంధిత అధికారులకు సైతం ఆదేశాలు ఇచ్చారు నెల రోజుల పాటు జరిగిన యోగాంధ్ర కార్యక్రమాలలో చిన్నారులు ఇచ్చిన ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయని అన్నారు.జిల్లా స్థాయిలో వివిధ పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి ఎంపికై విజయవాడలో జరిగిన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.కర్నూలు నగరానికి చెందిన జాతీయ స్థాయి యోగా భూషణ్ అవార్డు గ్రహీతలైన యోగా గురువులు అవినాష్ శెట్టి,డాక్టర్ ఎస్ ముంతాజ్ బేగం లను జిల్లా కలెక్టర్ సెట్కూర్ సీఈఓ డాక్టర్. వేణుగోపాల్ ,జెడ్పి సీఈవో నాసర్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో యోగ సంఘం రాష్ట్ర కార్యదర్శి అవినాష్ శెట్టి,డాక్టర్ ప్రసాద్,ముని స్వామి,జిల్లా యోగ సంఘం సభ్యులు గణేష్, లు పాల్గొన్నారు.

# కృష్ణారావుపేట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గిత్త.జయసూర్య

**పాములపాడు జూలై 1 రిపబ్లిక్ న్యూస్:-**



పాములపాడు మండలంలోని, కృష్ణారావుపేట గ్రామంలో నందికొట్కూరు నియోజవర్గం ఎమ్మెల్యే గిత్త.జయ సూర్య ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల నాయకులు, గ్రామ నాయకులు, అధికారులు కలిసి నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త.జయసూర్యకు శాలువా కప్పి, పూలమాలలు మెడలో వేసి, పుష్ప గుచ్చం చేతికి అందించి, ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జి.సుభద్రమ్మ, ఎంపీడీవో ఎన్. చంద్రశేఖర్, ఎస్సై- కే.సురేష్ బాబు, వెలుగు ఏపిఎం- ఉమామహేశ్వరి, తుమ్మలూరు గ్రామ సర్పంచ్ వి.ప్రసాద్ రావు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం.వెంకటేశ్వర్లు యాదవ్, టిడిపి మండల నాయకులు హరినాథ రెడ్డి, బండ్లమూరి. వెంకటేశ్వరరావు, సి.గోవిందు, జనార్ధన్, రామకృష్ణ, వెంకటేశ్వర్ రెడ్డి, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పిఏ.మద్దిలేటి, ఎమ్మెల్యే గవర్నమెంట్ పిఏ.రవీంద్ర, తదితర నాయకులు,కార్యకర్తలు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# పోక్సో కేసులో ముద్దాయికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష , రూ. 25 వేలు జరిమాన.

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 1)**



కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ పర్యవేక్షణలో కర్నూలు పోలీసులు ముద్దాయిలకు కఠిన శిక్షల కై గట్టి చర్యలు చేపట్టారు. నిందితుడు షేక్ చాంద్ బాషా (21 సం.రాలు) , అమరావతి నగర్, ఆదోని పట్టణం, కర్నూలు జిల్లా కు చెందిన వాడు. కూలీ పని చేస్తూ జీవనం సాగించేవాడు . నిందితుడు షేక్ చాంద్ భాషా ప్రేమ పేరుతో మాయ మాటలు చెప్పి ఒక మైనర్ బాలిక పట్ల అఘాయిత్యం కు పాల్పడ్డాడు. కర్నూలు జిల్లా , పత్తికొండ పట్టణం కు చెందిన మైనర్ బాలిక తల్లి బోయ లక్ష్మీ ఫిర్యాదు మేరకు 2021 ఫిబ్రవరి 7 వ తేదీన పత్తికొండ యుపిస్ పోలీసు స్టేషన్ కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టారు. అప్పటి డోన్ డిఎస్పీ వై. శ్రీనివాస రెడ్డి దర్యాప్తు చేపట్టి సమగ్ర నివేదికను కోర్టుకు సమర్పించారు. అన్ని కోణాల్లో విచారించి , నేరం రుజువు కావడంతో కర్నూలు జిల్లా స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి ఇ.రాజేంద్రబాబు నిందితుడు షేక్ చాంద్ భాషా కు 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష , రూ. 25 వేల జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు వెలువరించారు. జరిమానా కట్టని యెడల 6 నెలలు జైలు శిక్ష పొడగిస్తారని తెలిపారు. తక్కువ కాల వ్యవధిలోనే ఈ కేసులో ట్రైల్‌ను పూర్తిచేసి సకాలంలో సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టుటకు కృషి చేసిన పత్తికొండ డిఎస్పీ వెంకట్రామయ్య ను, పత్తికొండ యుపిఎస్ సిఐ జయన్న లను ఎస్పీ అభినందించారు. ఈ కేసులో క్రియాశీలంగా వ్యవహరించి ముద్దాయికి శిక్ష పడటంలో కృషి చేసిన స్పెషల్ పి.పి సి . వి శ్రీనివాసులు, దర్యాప్తు అధికారి డోన్ డిఎస్పీ వై. శ్రీనివాస రెడ్డి , పత్తికొండ కోర్టు కానిస్టేబుల్స్ పి.ఎమ్. డి హానీఫ్ లను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ అభినందించారు.మహిళలు, చిన్న పిల్లల పట్ల లైంగిక వేధింపులు, అఘాయిత్యాలకు పాల్పడే వారికి కోర్టు తీర్పు ఒక గుణపాఠం కావాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ పేర్కొన్నారు.

# గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి..

## ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి



**మంత్రాలయం జులై2(రిపబ్లిక్ న్యూస్):-**పెద్దకడబురు మండలం నాగలాపురం గ్రామంలో దాదాపు 10 లక్షల రూపాయలతో ఇంటింటికీ తాగునీటి కుళాయిలను గ్రామ సర్పంచ్ శ్రీమతి చంద్రికతో కలిసి ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి గారు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి గారు మాట్లాడుతూ,జల్ జీవన్ మిషన్ కింద రూ.26.50 లక్షలతో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకు ద్వారా పంచాయతీ మరియు మండల పరిషత్ నిధులతో చేపట్టిన ఈ పథకం ద్వారా గ్రామంలో నీటిసరఫరా జరుగుతున్నట్లు వెల్లడించారు. నియోజవర్గంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా,అధికారంతో సంబంధం లేకుండా ప్రజలకు ఎల్లప్పుడూ సేవలు చేసేందుకు మంత్రాలయం నియోజవర్గ అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు ఇంకా కష్టపడి పని చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రభావతి గారు,ఏఈ సాయి కుమార్,మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా రైతు విభాగం అధ్యక్షులు రవిచంద్రరెడ్డి,వైసిపి నాయకులు హనుమంత రెడ్డి,మధుసూదన్ రెడ్డి,ముక్కరన్న,ఆర్లప్ప,ఎల్లప్ప, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఈవ్ టీజింగ్ పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్..

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 1)**

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు ఈవ్ టీజింగ్, ఆకతాయి పనులకు పాల్పడే వారి పై జిల్లా పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని పోలీసు అధికారులు హెచ్చరించారు. జిల్లాలోని ఆయా కళాశాలల వద్ద యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను తనిఖీ చేస్తున్నారు. ఈవ్ టీజింగ్, ఆకతాయిల వల్ల ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే పోలీసుల దృష్టికి తీసుకురావాలని విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా యాంటీ ఈవ్ టీజింగ్ ను అరికట్టాలనే ఉద్దేశ్యంతో, విద్యార్థినులపై జరిగే అసభ్య ప్రవర్తనలను పూర్తిగా నియంత్రించాలనే సంకల్పంతో వివిధ పాఠశాలలు,కళాశాలల వద్ద ఈవ్ టీజింగ్ ను





అరికట్టడం కోసం ప్రతి రోజు జిల్లా వ్యాప్తంగా 36 ఈవ్ టీజింగ్ బీట్స్ విధులు నిర్వర్తిస్తున్నారు. ఈవ్ టీజింగ్ ను అరికట్టేందుకు ప్రత్యేకంగా డ్రోన్ కెమెరాలను కూడా వినియోగిస్తున్నారు. ఇప్పటివరకు ఈవ్ టీజింగ్ పాల్పడే వారి పై నిఘా ఉంచి 17,467 మందిని జిల్లాలోని వివిధ





పోలీసుస్టేషన్లలలో పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థల వద్ద ఈవ్ టీజింగ్ బీట్స్ పోలీసులు కౌన్సిలింగ్ చేశారు.

# అర్హులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తాం..

## రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి టి.జి భరత్

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 1)**

కర్నూలు నగరంలో అర్హులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. మంగళవారం ఉదయం స్టేట్ గెస్ట్ హౌస్ లో మంత్రి టి.జి భరత్.. జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, కర్నూలు ఆర్డిఓ సందీప్ కుమార్, కర్నూలు తహసిల్దార్ వెంకట రమేష్, అర్బన్ తహసిల్దార్ రవి, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళగిరిలో మంత్రి నారా లోకేష్ ప్రజలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన విధంగా కర్నూల్లో కూడా పంపిణీ చేసేందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు. నగరంలోని పంప్ హౌస్ సమీపంలో ఉన్న గూడెం కొట్టాల ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇస్తామని యువగళం పాదయాత్ర సందర్భంగా మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ప్రజలకిచ్చిన



హామీ మేరకు వారికి పట్టాలు ఇచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. దీంతో పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో ఏళ్లుగా నివాసం ఉంటున్న వారికి వారి పేరు మీద పట్టాలు ఇవ్వటానికి ప్రభుత్వ నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. గతంలో ఇళ్ల పట్టాలిచ్చిన వారికి స్థలాలు లేవని చాలా మంది తన దృష్టికి తీసుకువచ్చారని.. ఈ వివరాలు తీసుకొని పట్టాలు ఉన్నప్పటికీ స్థలాలు లేని వారికి స్థలాలు చూపించాలని చెప్పారు. అలాగే బుధవారపేట ప్రాంతంలో నివాసితుల వివరాలు తీసుకొని పట్టాలు ఇవ్వాలని అధికారులకు చెప్పారు. 2014కి ముందు ఈ.తాండ్రపాడులో పట్టాలిచ్చిన ప్రాంతంలో స్థలాలు గుర్తించలేని పరిస్థితి నెలకొందని..ఈ సమస్యను పరిష్కరించాలని మంత్రి టి.జి భరత్ అన్నారు.

వెంకటరమణ కాలనీ మున్సిపల్ వాటర్ వర్క్స్ ఎదురుగా ఉన్న నాలుగున్నర ఎకరాల డాటెడ్ ల్యాండ్ పోలీసు వారి దగ్గర నుండి కర్నూలు ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనుల నిమిత్తం తీసుకోవటానికి కావలసిన చర్యలను వెంటనే చేపట్టాలని ఆదేశించారు. ఏ,బి,సి క్యాంప్ ల ప్రభుత్వ గృహ సముదాయాల్లో శిథిలావస్థకు చేరిన గృహాలను పూర్తిగా తొలగించి చదును చేయాలని ఆ స్థలాలను ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకోవడానికి అనుకూలంగా మార్చాలని ఆదేశించారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్,వి. ఐ. ఏ.ఎస్

**అనంతపురం,ఉరవకొండ, జులై 01 ( రిపబ్లిక్ న్యూస్ )**

ప్రతి ఒక్కరూ విరి విరిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్,వి.ఐ. ఏ.ఎస్., పేర్కొన్నారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ , ఉరవకొండ నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ తిప్పే నాయక్, బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ మరియు ఉరవకొండ మండల ప్రత్యేక అధికారిణి ఖుష్బూ కటోరీ,తహశీల్దార్ మహబూబ్ బాషా, ఎంపీడీవో రవి ప్రసాద్ ల లో కలిసి మంగళవారం ఉదయం ఉరవకొండ నియోజకవర్గం,ఉరవకొండ మండలం,వెలిగొండ గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం మరియు వెలుగొండ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెంచన్లు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ముందుగా వెలుగొండ గ్రామ సమీపంలో ఉపాధి హామీ పథకం లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని, జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. అనంతరం వెలుగొండ గ్రామంలోని 2025 జులై నెలకు సంబంధించి ఎన్టీఆర్ భరోషా పెంచన్లు పంపిణీ కార్యక్రమం పాల్గొని, పి. గోవిందరాజులు, జి. సిద్ధప్ప, డి. బొజ్జనులకు డిజేబుల్ పెన్షన్లను, పి. వీణమ్మకు వితంతు పెన్షన్ ను, మరియు పి. సుంకమ్మ, జె. పార్వతమ్మలకు ఓల్డ్ ఏజ్ పెన్షన్లు జిల్లా కలెక్టర్ పంపిణీ పంపిణీ చేశారు. ఇంకా మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా, ప్రభుత్వము నుండి ఎలాంటి సహాయం అవసరం కావాలని లబ్ధిదారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో త్రాగునీటికి చాలా ఇబ్బందిగా ఉందని వారు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే గ్రామంలో నీటి సమస్య రాకుండా వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని గ్రామీణ నీటి సరఫరా శాఖ ఏ ఈని ఆదేశించారు. అనంతరం గ్రామంలోని రేషన్ షాపు తనిఖీ చేసి ఉమాదేవి అనే మహిళకు రేషన్ బియ్యాన్ని కలెక్టర్ పంపిణీ చేశారు. అనంతరం వెలుగొండ గ్రామ పంచాయతీ కి సంభందించి (బృందావనం) చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రం నందు రూ 56,271 తో అదనంగా మూడు చెత్త





నింపుటకు తొట్లు నిర్మాణానికి భూమి పూజ చేసి, మొక్కలు నాటారు. ఈ గ్రామంలో లోఎక్కడ కూడా చెట్లు లేవని గ్రామంలోని ప్రజలు అందరు మొక్కలు నాటాలని,మొక్కలు ఎక్కువగా ఉంటే వర్షాలు కురుస్తుయాని,అప్పుడు భూగర్భ జలాలు పెరుగుతాయని,అందుకోసం అందరూ మొక్కలు నాటి వాటి పెరుగుదలకు బాధ్యత తీసుకోవాలని గ్రామస్థులకు జిల్లా కలెక్టర్ చూచించారు.అనంతరం ఉరవకొండ మండల కేంద్రం చేరుకొన తహశీల్దార్ కార్యాలయంలో ని రికార్డు రూమ్స్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నియోజకవర్గం, మండల ప్రత్యేక అధికారులు,తహశీల్దార్, ఎంపిడిఓ, డ్వామా పి డి,ఏ పి ఓ,గ్రామీణ నీటి సరఫరా ఏ ఈ, పంచాయతీ సెక్రటరీ, మండల స్థాయి అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గం మరియు మండల ప్రత్యేక అధికారులు, క్షేత్రస్థాయిలో పర్యటించి మండల స్థాయి అధికారుల తో సమావేశాలు నిర్వహించాలని ప్రత్యేక అధికారులను ఆదేశించారు.వెలిగొండ గ్రామంలో త్రాగు నీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలని గ్రామీణ నీటి సరఫరా ఏ ఈని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో ప్రతి ఇంటికి సోక్ ఫిట్స్ (ఇంకుడు గుంతలు) పామ్ పాండ్స్ ఏర్పాటు చేయాలని,పెద్ద ఎత్తున మొక్కలునాటించాలని డ్వామా పి డి ని ఆదేశించారు.

మండల కేంద్రంలో శానిటేషన్ ప్లాన్ కు సంబందించి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని,స్వచ్ఛంద్ర కు సంబంధించి ప్రపోజల్స్ తయ్యారు చేయాలని సంబందించిన అధికారులను ఆదేశించారు.అంతకుముందు వెలిగొండ గ్రామం నందు జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ఈరోజు వెలుగొండ గ్రామంలో పేదలకు సేవ అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని,ముందుగా ఈ గ్రామంలో పెంచన్లు పొందుతున్న 5 మంది లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి వారిని పరామర్శించి వారికి పింఛన్లు పంపిణీ చేసి వారికి సంక్రాంగా ప్రభుత్వము అందించే సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలుసుకొని,ఆ కుటుంబాలకు ఇంకా ఏమైనా ప్రభుత్వం నుండి వచ్చే పథకాలకు అర్హులు ఉంటే వాటికి సంబంధించి అధికారుల కు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. గ్రామస్థులతో కలసి గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా,త్రాగు నీటి సౌకర్యాలకు సంబంధించి చర్చించడం జరిగిందని,ఈ గ్రామానికి ప్రభుత్వం ద్వారా వచ్చే పనులంటిని సకాలంలో చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ పి ఓ.సుజాత,పంచాయతీ సెక్రటరీ వంశీ, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు,గ్రామ సర్పంచ్ వీరాంజనేయులు, యం పి పి.నరసింహులు, టి డి పి మండల కన్వీనర్ విజయ భాస్కర్,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రాలయం తెదేపా ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి, జనసేన లక్ష్మణ

**మంత్రాలయం జులై2(రిపబ్లిక్ న్యూస్):-**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు ఈరోజు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీ ఎన్. రాఘవేంద్ర రెడ్డి గారు కోసిగి మండలం చింతకుంట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ గ్రామంలో ప్రతి ఇంటికి వెళుతూ మునలివ్వలకు,వికలాంగులకు, లబ్ధిదారులకు పెన్షన్ పంచుతూ వారి కళ్ళల్లో ఆనందం



చూశారు.ఇలా ప్రతినెల పెన్షన్ పంపిణీ ఒక పండుగ వాతావరణంలో చేస్తున్న చంద్రబాబు నాయుడు గారికి, ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి కి పెన్షన్ లబ్ధిదారులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ బి. లక్ష్మన్న,కోసిగి మండల నాయకులు ముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, సొసైటీ చైర్మన్ నాడిగినేని అయ్యన , వెంకటేష్ గారు జ్ఞానేష్,తోవి రామకృష్ణ గారు,వక్రని వెంకటేష్ ,చింతలగేని నర్సిరెడ్డి ,నాడిగినేని తాయన్న మరియు గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు వరం

**అర్హులందరికీ పింఛన్లు అందిస్తాం -ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 1 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి నెల ఒకటో తేదీనే ఇంటి వద్దకే పింఛన్లు అందజేస్తున్నారని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య తెలిపారు. మంగళవారం పెనుగంచిప్రోలు గ్రామంలో వడ్డెరపల్లి, యాదవ బజార్, తూర్పు బజారు లలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలతో కలసి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు స్వయంగా అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ. పెద్దల ఆశీర్వాదమే సమాజ అభివృద్ధికి మూలాధారం. ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా వృద్ధులకు, దివ్యాంగులకు, వితంతువులకు, ఇతర అర్హులైన వారికి ఆర్థిక భరోసా అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ప్రతి ఒక్కరూ గౌరవమైన జీవితాన్ని గడపాలన్నదే మా సంకల్పం. ఈ పెన్షన్ వల్ల ఎంతో మంది జీవనోపాధి సాగించగలుగుతున్నారు. ప్రభుత్వం పథకాలను ప్రజల వరకు చక్కగా చేరవేసేందుకు మేము నిబద్ధంగా పనిచేస్తున్నామని అన్నారు. ఎన్టీఆర్ భరోసాతో నిరుపేదలకు, నిరాశ్రయులకు ఆర్థిక భరోసా చేకూరుతుందన్నారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాగానే పింఛను మూడు వేల నుండి నాలుగు వేలకు పెంపు చేయడం, పింఛన్లు ప్రతినెల మొదటి తారీకునే అందజేయడం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఒకటో తేదీనే పింఛన్లు పంపిణీకి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. మొదటి రోజునే నూరు శాతం పింఛన్ల పంపిణీకి కృషి చేయాలని సంబంధిత సచివాలయ సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోంది. ఈ క్రమంలోనే చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎటువంటి ఆలస్యం లేకుండా పెన్షన్లను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేస్తున్నట్లు స్పష్టం చేసారు. పెన్షన్లు లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భద్రతా ప్రమాణాల్లో రాజీపడే ప్రసక్తే లేదు

- ప్రతి పరిశ్రమలోనూ మాక్‌డ్రిల్స్ తప్పనిసరిగా నిర్వహించండి
- నిబంధనలను తు.చ. తప్పకుండా పాటించాల్సిందే
- ప్రమాదాలు జరక్కుండా అత్యంత అప్రమత్తంగా ఉండాలి
- ప్రమాణాల విషయంలో నిర్లక్ష్యం కనిపిస్తే కఠిన చర్యలు తప్పవు
- పకడ్బందీగా ఆఫ్ సైట్ అత్యవసర ప్రణాళిక రూపకల్పన
- డీసీజీ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 1 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రతి ప్రాణం అత్యంత విలువైనదని. ప్రజల భద్రతకు తొలి ప్రాధాన్యమివ్వాల్సిందే నని, పరిశ్రమల భద్రతా ప్రమాణాల్లో రాజీపడే ప్రసక్తే లేదని, నిబంధనలను తు.చ. తప్పకుండా పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని పరిశ్రమల యాజమాన్యాలు, అధికారులకు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ స్పష్టం చేశారు.
మంగళవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరం లో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జిల్లా క్రైసిస్ గ్రూప్ (డీసీజీ) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ, రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థల మార్గదర్శకా లకు అనుగుణంగా ఆన్‌సైట్, ఆఫ్‌సైట్ మాక్‌డ్రిల్స్ నిర్వహించా లని. ముఖ్యంగా కర్మాగారాలు, రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, కాలుష్య నియంత్రణ మండలి, వైద్య ఆరోగ్యం తదితర శాఖలను సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని తొమ్మిది మేజర్ యాక్సిడెంట్ హజార్డ్ ఫ్యాక్టరీలు గ్యాస్ లీకేజ్, అగ్ని ప్రమాదాలు వంటివి జరక్కుండా పటిష్ఠ భద్రతా చర్యలు తీసుకోవాలని, ప్రతినెలా లెవెల్–1 మాక్‌డ్రిల్స్, ఆర్నెల్లకోసారి లెవెల్–2 మాక్‌డ్రిల్స్ నిర్వహించాలని స్పష్టం చేశారు. క్రమం తప్ప కుండా తప్పనిసరిగా సేఫ్టీ ఆడిట్ నివేదికలు పంపాలన్నారు. ఎన్‌టీఆర్ జిల్లాకు సంబంధించి చోళమండలం ఎంఎస్ రిస్క్ సర్వీసెస్ సంస్థ రూపొందించిన ఆఫ్ సైట్ ఎమర్జెన్సీ ప్లాన్ ముసాయిదాపై భాగస్వామ్య పక్షాలు సలహాలు, సూచనలు చేయాలని. వాటిని పరిగణనలో కి తీసుకొని తుది ప్రణాళికను ఖరారు చేయడం జరుగుతుంద న్నారు. పరిశ్రమల్లో భద్రతా చర్యలపై విద్యార్థి దశలోనే అవగాహన పెంపొందించేందుకు వీలుగా ప్రభుత్వ ఐటీఐల్లోని 240 మంది విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని. ఇదేవిధమైన చొరవను నిరంతరం కొనసాగిం చాలని ఆదేశించారు. ఫ్యాక్టరీల్లో చిన్నపాటి నిర్లక్ష్యం పెద్ద ప్రమాదా లకు దారి తీస్తుందని, క్రైసిస్ గ్రూప్ సభ్యులంతా ఎప్పటికప్పు డు కర్మాగారాల్లో భద్రతా చర్య లను పరిశీలించాలని, విస్తృత తనిఖీలు చేపట్టాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. భద్రత విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం కనిపించినా, కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించా రు. సమావేశంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, కర్మాగారాల డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఎం.శివకుమార్ రెడ్డి, జిల్లా అగ్నిమాపక అధికారి ఏవీ శంకరరావు, కొండపల్లి పారిశ్రామిక సంఘం ప్రతినిధి ఎంఎస్.రామచంద్రరావు, డీపీవో పి.లావణ్య కుమారి, హెచ్‌పీసీఎల్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, వీటీపీఎస్ తదితర పరిశ్రమల ప్రతినిధులు హాజరయ్యారు.

# సుపరిపాలనలో - తొలి అడుగు భవిష్యత్తుపై ప్రజలకు నమ్మకం కలిగించే బాధ్యత మన అందరిపై ఉంది

**కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజానీకానికి సుపరిపాలన అందిస్తున్నాము.**







**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూలై 1 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణం కాకాని నగర్ ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయం నందు బుధవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న "సుపరిపాలనలో – తొలి అడుగు" కార్యక్రమము పై రాష్ట్ర పార్టీ సూచనల మేరకు ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశాను సారం అవగాహన సదస్సు కార్యక్రమములో విజయవాడ పార్లమెంట్ %జఖదీ% ఇంచార్జి షేక్ ఖాజా, రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన నియోజకవర్గ అధ్యక్షులు ప్రకాష్ నందిరాజు, నియోజకవర్గ పరిశీలకు లు బచ్చుల సుబ్రమణ్యం బోస్, లాల్ బహదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ చైర్మన్ కోట వీరబాబు, కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకటసత్యనారాయణ బాబు, నందిగామ మునిసిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి, క్లస్టర్, యూనిట్ ఇంచార్జిలు, పోలింగ్ బూత్ కన్వీనర్లు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. వైసీపీ హయాం లో రాష్ట్రం ధ్వంసమైంది. ఐదేళ్లపాటు కేంద్ర ప్రభుత్వ పథకాలను పక్కదారి పట్టించారని విమర్శించారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఎప్పటికప్పుడు సమన్వయంతో ముందుకెళ్తున్నాయన్నారు. విధ్వంసం నుంచి వికాసం వైపు కూటమి ప్రభుత్వంలో ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకోని వెళ్తున్నామని తెలియజేస్తూ రేపటి నుంచి పై రాష్ట్ర పార్టీ సూచనల మేరకు ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశానుసారం చేపట్టనున్న "సుపరిపాలనలో – తొలి అడుగు" కార్యక్రమము కంచికచర్ల లో ప్రారంభం కానున్నదని తెలియజేస్తూ ఈ ఏడాది కాలంలో కుట్మని ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి సంక్షేమం ప్రజలకు తెలియజేయాలని ఇందులో భాగంగా క్లస్టర్, యూనిట్ ఇంచార్జిలు, పోలింగ్ బూత్ కన్వీనర్లు స్థానిక కూటమి నేతలతో కలిసి సమన్వయంతో పనిచేసుకుంటూ పోవాలని తెలియజేసారు. కార్యక్రమము లో మండల పట్టణ తెలుగుదేశం పార్టీ ఆద్యఃక్షులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవలో ఎన్‌టీఆర్ జిల్లా అగ్రగామి

**- ప్రభుత్వ వినూత్న విధానాల బాటలో పయనం - జిల్లాను నెం.1గా నిలిపేందుకు సమష్టిగా అడుగులేద్దాం..**
**- మరో నెలన్నర రోజుల్లో ఎ.కొండూరుకు కృష్ణా జలాలు - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్టీఆర్ జిల్లా ఏ కొండూరు ప్రతినిధి, జులై 1 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రజా సేవలో ఎన్‌టీఆర్ జిల్లా ఎప్పుడూ ముందుంటుందని. ప్రభుత్వ వినూత్న విధానాల బాటలోనే జిల్లా పయనిస్తోందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.
మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ ఎ.కొండూరులో పర్యటించి జల్ జీవన్ మిషన్ పనులను పరిశీలించారు. త్వరితగతిన పనుల పూర్తికి అధికారులకు ఆదేశాలిచ్చారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా రక్షిత తాగునీరు అందించే లక్ష్యంతో జల్ జీవన్ మిషన్ అమలవు తోందని. ఇందులో భాగంగా కిడ్నీ బాధిత తండాలకు కృష్ణా జలాలు ఇచ్చే ప్రాజెక్టును ప్రాధాన్యతగా చేపట్టామని. సమన్వయం పరంగా ఉన్న సమస్యలను పరిష్కరించడం జరిగిందని, మరో నెలన్నర రోజుల్లో పనులు పూర్తయి, తాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రధాన పైపులైను పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి ఎ.కొండూరు, తిరువూరు నియోజకవర్గ ప్రాంతాలకు స్వచ్ఛమైన జలాలు అందించనున్నట్లు తెలిపారు. మిగిలిన ప్రాంతాలను వాటర్ గ్రిడ్‌లో కవర్ చేయడం జరుగు తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా క్వాంటమ్ వ్యాలీ వస్తోందని. విప్లవాత్మకంగా వాట్సాప్ గవర్నెన్స్ అమలవు తోందని వివరించారు. ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకొని ఏవైనా సమస్యలు ఉంటే వెనువెంటనే పరిష్కరించి. ప్రజాప్రతినిధుల సహకారం, భాగస్వామ్యంతో అత్యంత పారదర్శకంగా పథకాలు, కార్యక్రమాలు అమలుచేయడం జరుగుతోందన్నారు. అధికార యంత్రాంగం, గౌరవ ప్రజాప్రతి నిధుల చొరవకు ప్రజలు కూడా తోడై జిల్లాను అన్ని విధాలా నెం.1గా నిలిపేందుకు సమష్టి కృషిచేద్దామని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు.

## అధికారుల ఆధ్వర్యంలో పెన్షన్లు పంపిణి





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 1 (రిపబ్లిక్ న్యూస్)**
ఆనందాన్ని వెల్లబుచ్చుతున్న వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, గీత కార్మికులు డప్పు కార్మికులు, చర్మ కార్మికులు. ఈరోజు ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం. నందిగామ మండలం, కంచల గ్రామంలో వృద్ధులు, వికలాంగులు, వితంతువుల, పెన్షన్ల ను ఇంటింటికి వెళ్లి పంపిణీ కార్యక్రమంలో నందిగామ మండల అధికారులు సమక్షంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీర%శీ%కి వీరాస్వామిన్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రామిరెడ్డి శ్రీనివాసరావు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు రాంరెడ్డి సుబ్బారావు, మందడపు వెంకట్రావు, రామిరెడ్డి వెంకటేశ్వరరావు, పి వేణు,పి నాగకృష్ణ పాల్గొన్నారు.నందిగామ 4వ వార్డు లో పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో సచివాలయం అధికారుల పర్యవేక్షణలో కోటా నరసింహారావు, తెలుగుదేశం పార్టీ మారం అమరయ్య, ప్రకాష్ నందిరాజు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అమరవల్లి గ్రామంలో జాతీయ ఉపాధి సామాజిక తనిఖీ రాలి





**కాకినాడ జిల్లా ప్రతినిధి జులై 1,(రిపబ్లిక్ న్యూస్)** కాకినాడ జిల్లా యు కొత్తపల్లి మండలం. అమరవల్లి గ్రామంలో.ఈరోజు జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఫీల్డ్ అసిస్టెంట్. %+% శివ కుమార్ ఆధ్వర్యంలో సామాజిక దానికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా. ఏ పి ఓ. కొండలరావు మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి హామీ పనులకు ఏమేమి పనువులను సద్వినియోగం చేసుకోవాలి. అలాగే ఎన్ని రోజులు పని చేయాలి. మేటు ఉపాధి శ్రామికులతో ఎటువంటి పనులు చేపట్టాలని పై విషయాలు పై ఉపాధి శ్రామికులకు తెలియజేశారు. ప్రతి ఉపాధి శ్రామికులు 100 రోజులు పని దినాలను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పులి జై బాబు. ఎస్ ఆర్ పి రాజు. డిఆర్పీలు. కూటమి నాయకులు. ఉపాధి శ్రామికులు. యూత్ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## అధికారుల సమక్షంలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమం





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 1 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ పట్టణం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రతి నెల ఒకటవ తారీఖున పంపిణీ చేయనున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశానుసారం పట్టణ పరిధిలోని తొమ్మిది పది వార్డుల లో 350 మంది లబ్ధిదారులకు సుమారు 15 లక్షల 38 వేల రూపాయల పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో కూటమి నేతలతో కలిసి పాల్గొన్న నందిగామ 9వ వార్డు కౌన్సిలర్ విశ్వనాథపల్లి వాణి, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి. అనంతరం 9వ వార్డులోని వీసం వెంకట నరసింహారావు వృద్ధాప్య పెన్షన్ తీసుకుంటూ ఇటీవల కాలంలో కిడ్నీ సంబంధిత అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ నందు డయాలసిస్ చేయవలసి రావడం వలన వైద్య ఖర్చులకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి రాగా దానిని %జఖణ% పెన్షన్ ద్వారా మార్పుదల చేసి ప్రతి నెల ఆ లబ్ధిదారునికి నాలుగు వేల రూపాయల పెన్షన్ను పదివేల రూపాయలు పెన్షన్ వచ్చే విధంగా మార్చిన ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి, స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్యకి, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## జాతీయ వైద్యుల దినోత్సవం సందర్బంగా వైద్యులకు అవార్డులు

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 1 (రిపబ్లిక్ న్యూస్)**
జాతీయ వైద్యుల దినోత్సవం సందర్బంగా డాక్టర్ ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఉత్తమ వైద్యులకు అవార్డుల ప్రదానం కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరైన వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కోవిడ్ సమయంలో సేవలందించిన డాక్టర్లకు హృదయపూర్వక అభినందనలు ప్రాణాలు కోల్పోయిన డాక్టర్లకు ఘన నివాళి డాక్టర్లపై దాడులు చేయడం ఏమాత్రం క్షమార్హం కాదు ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణంలో డాక్టర్లు కీలకపాత్ర పోషిస్తున్నారు.డాక్టర్లను గౌరవించాలి.ఆరోగ్య భారత్, ఆరోగ్యాంధ్రప్రదేశ్ కు డాక్టర్లే ప్రధాన భూమిక పోషించాలి.కూటమి ప్రభుత్వం అధికారంలో కొచ్చి ఏడాది కాలంలో ప్రజారోగ్య రంగాన్ని బలోపేతం చేశాం. ఇంకా చేయాల్సింది చాలా ఉంది గత ఐదేళ్లలో పాతుకుపోయిన అవినీతికి అడ్డుకట్టవేశాం. వైద్యారోగ్య శాఖ లో బదిలీల్ని ఎంతో పారదర్శకంగా చేపట్టాం.

## ఎన్‌టీఆర్ భరోసాతో పేదలకు సామాజిక భద్రత

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 1 (రిపబ్లిక్ న్యూస్)**
పేద ప్రజల సామాజిక భద్రతే ప్రభుత్వ లక్ష్యమని ఎన్‌టీఆర్ భరోసా ద్వారా పేదల జీవన ప్రమాణాలను పెంచడంతో పాటు, పేదరికం లక్ష్యంగా ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి .లక్ష్మీశ అన్నారు.ఎన్‌టీఆర్ భరోసా పథకం కింద సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, ఎ.కొండూరు మండలం కంభంపాడు గ్రామంలో అధికారులతో కలిసి లబ్దిదారులకు సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులను స్వయంగా కలిసి పెన్షన్లు అందిస్తున్న ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్నారు. పెద్దాయనా బాగున్నారా. పెన్షన్ సమాయానికి అందుతోందా?, ఆరోగ్యం ఎలా ఉంది? ఎవరైనా మిమ్మల్ని డబ్బులు డిమాండ్ చేస్తున్నారా? అంటూ లబ్ధిదారులను ఆత్మీయంగా పలకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అవకతవ కలకు తావులేకుండా అత్యంత పారదర్శకత జవాబుదారీ తనం తో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పెన్షన్ల మొత్తాన్ని లబ్ధిదారుల ఇళ్లవద్దే అందిస్తు న్నట్లు తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణలో ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదారులకు పెన్షన్లు అందిస్తున్నామన్నారు. జిల్లాలో సామాజిక భద్రత పెన్షన్ల ద్వారా 2,27,220 మంది లబిద్దారులకు పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో ఆభయ హస్తం కింద 3,047 మంది, వితంతు పెన్షన్ ద్వారా 69,558 మందికి, వృద్దాప్య పెన్షన్ల ద్వారా 1,05,394 మందికి, విభిన్న ప్రతిభావంతులు 24,008 మందికి, డప్పు కళాకారులు 3,637 మందికి, సింగిల్ ఉమెన్ కింద 8,760 మందితో పాటు వివిధ వర్గాలకు చెందిన వారికి పెన్షన్ల ద్వారా 99 కోట్ల 24 లక్షల 72 వేల 500 రూపాయలు మొత్తాన్ని లబ్దిదారులకు అందజేసినట్లు జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో తిరువూరు ఆర్‌డివో కె.మాధురి, డిఆర్‌డిఏ పిడి నాంచారరావు, స్థానిక అధికారులు ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య




**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 1 (రిపబ్లిక్ న్యూస్):** ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. వత్సవాయి మండలం, భీమవరం గ్రామం టోల్ గేట్ వద్ద ప్రభుత్వం నూతనంగా నిర్మించబోవు PHCకి స్థల సేకరణను ఈరోజు DMHO సుహాసిని అన్ని శాఖల సిబ్బంది తో కలిసి స్థల పరిశీలన చేయడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూప్రజలకు మెరుగైన వైద్యం అందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తూ అందుకు అనుగుణంగా నేషనల్ హైవే భీమవరం టోల్గేట్ వద్ద ఒక కొత్త PHC ని ప్రతి పాదించడం ఈరోజు స్థల సేకరణ చేయడం కోసం చూడటం జరిగిందని రానున్న రోజులలో ప్రజలందరూ కూడా కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా చూడాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట ఆసుపత్రి సూపరింటెండెంట్ హరీష్ వివిధ శాఖల అధికారులు తెదేపా నాయకులుపాల్గొన్నారు.

## "ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ సొసైటీ" వైద్యులకు శుభాకాంక్షలు




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 1 (రిపబ్లిక్ న్యూస్)**
నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రకాష్ నందిరాజు నందిగామలో అనేక సంవత్సరాలుగా పేద మధ్యతరగతి ప్రజలకు వైద్య సేవలు అందించిన ఆర్ఎంపి డాక్టర్లు టి రవి, బి నాగరాజు లకు స్వీట్లు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మరెన్నో సంవత్సరాలు పేద ప్రజలకు వైద్యం చేయాలని ఈ సందర్భంగా వారిని కోరారు. ఈ కార్యక్రమంలో నందిరాజు నాగలక్ష్మి దేవి, సెక్రటరీ రాజా హనుమంతరావు, ట్రెజరర్ నందిరాజు కల్పన తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటలతో అన్నదాతలకు అధిక రాబడి

### - పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించండి

### - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా ఎ కొండూరు ప్రతినిధి, జులై 1 (రిపబ్లిక్ న్యూస్)**
2025–26 లో ఉపాధి హామీ పథకం అనుసంధానంతో ఉద్యాన పంటలు చేపట్టేందుకు ప్రతి గ్రామపంచాయితీకి 20 ఎకరాలు, జిల్లా మొత్తంమీద 4 వేల ఎకరాలను లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని. యుద్ధప్రాతిపదికన రైతులను ప్రోత్సహించి, సాగు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉద్యాన పంటల సాగు వల్ల చిన్న రైతులు పేదరికం నుంచి బయటపడేందుకు వీలవుతుందని, అధిక ఆదాయం లభిస్తుందని కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అన్నారు. మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ ఎ.కొండూరులో ఉపాధి హామీ పథకం అనుసంధానంతో నిమ్మ తోట సాగును చేపట్టిన ఓ రైతు పొలాన్ని సందర్శించి.స్వయంగా నిమ్మ మొక్కను నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎ.కొండూరుకు 375 ఎకరాలను లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని. ఇప్పటికే 224 ఎకరాలను గుర్తించి, ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. మల్లె, మామిడి, జామ, నిమ్మ, సపోట, నారింజ, సీతాఫలం, డ్రాగన్ ఫ్రూట్, నేరేడు, ఆపిల్‌బేర్, మునగ వంటి తోటలను చేపట్టేలా ఉద్యాన శాఖ అధికారులు, సిబ్బంది రైతులను ప్రోత్సహించాలని ఆదేశించారు.

## పెనుగంచిప్రోలు బైపాస్ రోడ్ గుంతలను కంకర వెటమిక్స్ తో పూడ్చటను పర్యవేక్షించిన ఎమ్మెల్యే




**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 1 (రిపబ్లిక్ న్యూస్)** పెనుగంచిప్రోలు బైపాస్ రోడ్డు గుంతలను ఉదయం హామీ ఇచ్చిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య సాయంత్రం కల్లా కంకర 40 mm వెట్ మిక్స్ తెప్పించినారు అదే సమయంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేయడానికి గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే తాతయ్య కి విషయాన్ని తెలుపగా వెంటనే ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) బైపాస్ రోడ్డుకి వచ్చి తెదేపా గ్రామ నాయకులు మాదినేని విక్రమ్ తో కలిసి పనులను పర్యవేక్షించారు. స్థానికులు ఉదయం చెప్పిన సమస్యను సాయంత్రం కల్లా తీర్చినందుకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చింతల వెంకట సీతారామయ్య ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శాంతిలక్ష్మి మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు గ్రామ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి సతీష్ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు నల్లపునేని కొండ తెదేపా నాయకులు కంభం చిరంజీవి, బూరా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధమవుతున్న సభా ప్రాంగణం




**శాంతిపురం (రిపబ్లిక్ న్యూస్ జులై 1)**కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం నందు శ్రీ గౌరవనీయులు మన్యశ్రీ నారా చంద్రబాబునాయుడు గారి పర్యటన ఖరారు అయింది తులసి నాయన పల్లి దగ్గర ఏర్పాటుచేసిన బహిరంగ సభకు ముస్తాబ్ అవుతున్న సభా వేదిక కట్టుదిట్టమైన బందోబస్తుతో అధికారుల పర్యవేక్షణలో సభను నిర్వహిస్తున్నారు రేపు బహిరంగ సభ ఈ వేదికపైనే జరుగుతుంది మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు అధికారులు ఉత్సాహంగా ఏర్పాట్లల్లో పాల్గొనడం జరిగింది మండల అధ్యక్షులు విశ్వనాథ నాయుడు గారు జనార్దన్ రెడ్డి .కేదార్ బాబు. రమేష్, గోపాల్. చిట్టి నాయుడు. నారాయణ .సుగుణమ్మ. పుష్ప. కళావతి. నారాయణ .మహిళా నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది

# ఆంధ్రప్రదేశ్ ఆశా వర్కర్స్ యూనియన్ సమ్మె

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 1 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ డివిజన్ కాలని, అనాసాగరం యూపీహెచ్, గొల్లమూడి పిహెచ్సి, లింగాలపాడు పీహెచ్సీ పి.హెచ్.సి. కమిటీల ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్ కి సమ్మె నోటీసు అందించడం జరిగింది. జులై 9న దేశవ్యాప్త గా సమ్మె నోటీసు ఈ సందర్భం గా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ. ఆశాలను కార్మికులుగా గుర్తించి కనీసవేతనం 26 వేలు ఇవ్వాలని, ఒప్పంద జీఓలు విడుదలచేయాలని, నియామ కాలు ప్రభుత్వమే చేపట్టాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, చట్టబద్దమైన సౌకర్యాలు కల్పించాలనే డిమాండ్స్ సాధనకై కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు జులై 9న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో మన పిహెచ్సిలోని ఆశా వర్కర్స్ అందరూ పాల్గొంటారని తెలియజేయుట గురించి. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులను యజమానులకు కట్టుబానిసలు గా మార్చేల లేబర్ కోడ్స్ ను తెచ్చింది. దీని వలన కార్మికులు ఇప్పటికే ఉన్న హక్కులను కోల్పోతారు. కావున లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని, స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు, కార్మిక చట్టాలు అమలు చేయాలని వంటి డిమాండ్ల కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు జులై 9న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయి. 20 ఏళ్లగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్న ఆశా వర్కర్లను కార్మికులు గా గుర్తించి కనీస వేతనం చెల్లించడం లేదు. చట్ట బద్దమైన సౌకర్యాలు అమలు జరగడం లేదు. ఆన్‌లైన్ పాలైనా, కుటుంబంలో ఎవరికైనా సుస్తీ చేసినా సెలవులు ఇచ్చే పరిస్థితి లేదు. 24 గంటలు డ్యూటీ చేయాల్సి వస్తున్నది. మెటి వేషన్ చేస్తే చాలు అనే పేరుతో నియమించిన ఆశా వర్కర్లు నేడు అన్ని రకాల పనులు ఊపిరి సలపకుండా చేయాల్సి వస్తుంది. ఆశాల ఆందోళన ఫలితంగా ప్రభుత్వం సాధారణ సెలవులు, వేతనంతో కూడిన మెటర్నిటీ లీవు, ఇన్సూరెన్స్, వయోపరిమితి పెంపు, మట్టి ఖర్చులు తదితర డిమాండ్స్ అంగీకరించినప్పటికీ నేటికీ జీఓ విడుదల కాలేదు. ఈ నేపథ్యం లో జులై 9న కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలని ఆశా వర్కర్స్ %౭% ఫెసిలిటేటర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సిఐటియు) కూడా నిర్ణయించింది. కావున ఈ సమ్మెలో మన పిహెచ్సిలో ఉన్న ఆశా వర్కర్లు అందరూ పాల్గొంటారని తెలియజేస్తున్నాము.




**డిమాండ్స్ :**

1) లేబర్ కోడ్స్ రద్దుచేయాలి. కార్మిక చట్టాలను పటిష్ఠపరచాలి.
2) కనీస వేతనం ఇవ్వాలి. పర్మినెంట్ చెయ్యాలి.
3) ఒప్పంద జీఓలు ఇవ్వాలి.
4) స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించి చట్టబద్ధమయిన సౌకర్యాలు కల్పించాలి.
5) ఆశా వర్కర్ల నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలి.
6) సంక్షేమ పథకాలు అమలుచెయ్యాలి.
7) ఆరోగ్య రంగానికి జిడిపిలో 6% నిధులు కేటాయించాలి.
8) ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీ కరణ, అమ్మకాన్ని ఆపాలి. ప్రజా సంపదను కాపాడాలి.
9) ఆశాలకు రూ.10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి.

ఈ కార్యక్రమంలో పీహెచ్ కమిటీ లీడర్స్ తిరుమలదేవి, వనజ, ఉమాదేవి, సునిత, మార్తమ్మ, పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షునిగా డాక్టర్ అమలకంటి శ్రీనివాస్ రావు

**కాకినాడ జిల్లా ప్రతినిధి జులై 1, ( రిపబ్లిక్ న్యూస్)**
లయన్స్ శ్రీ భీమేశ్వర సామర్లకోట అధ్యక్షునిగా డాక్టర్ అమలకంటి శ్రీనివాసరావు ఎంపిక కాబడినట్లు లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ చిత్తులూరి రాజా పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం సామర్లకోట నీలమ్మ చెరువు వద్ద గల లయన్స్ క్లబ్ ఆవరణలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ రాజా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై నెల నుండి లైన్స్ ఇయర్ ప్రారంభం అవుతుందన్నారు.దానికి సంబంధించి గత నాలుగు రోజులు క్రితం లయన్స్ శ్రీ భీమేశ్వర సామర్లకోట నూతన కార్య వర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు.నూతన అధ్యక్షులుగా ప్రముఖ వ్యాపారవేత్త డాక్టర్ అమలకంటి శ్రీనివాసరావు ఎన్నికవ్వగా,కార్యదర్శిగా బదుగు బాబి,కోశాధికారిగా ఏలేటి రమేష్ లను సభ్యులు ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా నూతన కమిటీ పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం లయన్స్ డిస్ట్రిక్ గవర్నర్ ఈశ్వర్ కుమార్,తదితర సభ్యులు నూతన కమిటీ నీ దుస్సాలువాలో సత్కరించి అభినందనలు తెలియజేశారు. అంతకుముందు జులై 6వ తేదీన జూనోసిస్ డే పురస్కరించుకుని సామర్లకోట ప్రభుత్వాసుపత్రిలో ఉదయం 9గంటల నుండి పెంపుడు జంతువులకు టీకాలు వేయడం జరుగుతుందని, అనంతరం లైన్స్ సభ్యులు ఎస్ వి వి సూర్యనారాయణమూర్తి సుమారు 4 లక్షల రూపాయలతో సామర్లకోట ప్రభుత్వాసుపత్రిలో నిర్మించిన ఒక షెడ్,ఒక రూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమం, తదనంతరం లైన్స్ క్లబ్ పై భాగంలో ఎయిర్ కండిషన్ తో నూతనంగా నిర్మించిన ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం, సాయంత్రం లైన్స్ శ్రీ భీమేశ్వర నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన్న రాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు, వైసిపి నాయకులు దవులూరిసుబ్బారావులు పాల్గొంటారని జిల్లా చైర్మన్ రాజా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు విజయ్ కృష్ణ, సేపేని సురేష్,మద్దాల శ్రీను కామగంటి పైడి రత్నం,ఆదినారాయణ రెడ్డి,వేగు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు



# పొగాకు వినియోగ వ్యతిరేక సంతకాల సేకరణ కార్యక్రమం

### పొగాకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ

### డి యం హెచ్ ఓ .డా ఈ బి దేవి




**అనంతపురం, వైద్యం జులై 01 ( రిపబ్లిక్ న్యూస్ )**
జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఈ. బి. దేవి గారి అధ్యక్షతన పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నందు నిర్వహించారు. జులై 1 వ తేదీ నుండి జూలై 21 వరకు పొగాకు వ్యతిరేకంగా ప్రజలలో అవగాహన కల్పించబడును. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిగరెట్టు ఇతర పొగాకు సంబంధిత ఉత్పత్తుల యొక్క వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి వివరించారు. ప్రజలందరూ మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని పొగాకు వాటి ఉత్పత్తులకు దూరంగా ఉంటూ క్యాన్సర్ వంటి భయానిక వ్యాధులు రాకుండా నివారించుకోవాలన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన వారందరి చేత పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. పొగాకు వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యం అవుతోందని మనిషి యొక్క ఆయుష్షు క్షీణిస్తోందని కావున పొగాకు ఏ రూపంలో వాడినా అది మానవాళి ఆరోగ్యాన్ని క్షీణింప చేస్తుందన్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థల పరిధిలో ఉన్న దుకాణాలలో సిగరెట్ మరియు ఇతర పొగాకు ఉత్పత్తులను అమ్మకూడదని తెలియజేశారు. అతిక్రమించిన వారిపై చట్టం ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా పొగాకు నియంత్రణ కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్.జి. నారాయణస్వామి మాట్లాడుతూ, పొగాకు వ్యతిరేకంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ విద్యార్థుల చేత 21 రోజులు ప్రచారం నిర్వహించి సంతకాలు సేకరించవలెను, మండల విద్యాధికారులు బాధ్యత వహించవలెనని తెలియజేశారు.ప్రపంచవ్యాప్తంగా ధూమపానం వినియోగంలో భారతదేశం రెండవ స్థానంలో ఉంది అలాగే దేశంలో సంభవించే అత్యవసర మరణాలలో ప్రతి వంద మందిలో పదిమంది బాధ్యులుగా ఉన్నారు అలాగే 15 నుంచి 24 సంవత్సరముల వయసు పిల్లలలో ప్రతి ఎనిమిది మందిలో ఒకరు సిగరెట్ ఇతర పొగాకు సంబంధిత ఉత్పత్తులను వాడుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇలా యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడడం వల్ల దేశ భవిష్యత్తు అగమ్య గోచరం కానుంది.సిగరెట్ వాడడం వలన అందులో ఉన్న నాలుగు వేల రకాల రసాయనాలు మనిషి యొక్క అవయవాలపై ప్రభావం చూపించి క్యాన్సర్ కు ముఖ్యంగా నోరు, గొంతు, ఊపిరితిత్తులు , జీర్ణాశయ మరియు జననేంద్రియ అవయవ క్యాన్సర్ కు కారణమవుతున్నాయి.అలాగే బహిరంగ ధూమపానము చేసిన మరియు ప్రభుత్వ కార్యాలయాల పరిధిలోని 100 గజాల లోపు ఎవరైనా దుకాణాలలో పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది, జరిమానా రూ:200 కూడా విధించడం జరుగుతుంది పొగాకు ఉత్పత్తులపై ఎటువంటి ప్రచారం నిర్వహించ రాదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పొగాకు నియంత్రణ సోషల్ వర్కర్ బి. శ్రీరాములుమాట్లాడుతూ ధూమపానం మరియు ప్యాసివ్ స్మోకింగ్ వలన వల్ల గర్భవతులైన మహిళలు ఆరోగ్యవంతమైన సంతానాన్ని పొందలేరని తెలియజేశారు, పర్యావరణాన్ని పొగాకు ఉత్పత్తుల వినియోగం నుండి రక్షించాలని అది అందరి బాధ్యత అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ %ఆఠీ% యుగంధర్,పరిపాలన అధికారి గిరిజ మనోహర్ , మలేరియా అధికారి ఓబులు, డెమో సిబ్బంది త్యాగరాజు, గంగాధర్ , మరియు జిల్లా పొగాకు నియంత్రణ సోషల్ వర్కర్ శ్రీరాములు , ఎన్సీడీ సిబ్బంది జిల్లా ఫ్లో రోసిస్ కన్సల్టెంట్ ఆంజనేయులు ప్రేమ్,కిషోర్, శశి, మౌనిక పాల్గొన్నారు

# మదనపల్లె వెలుగు స్కూల్ లో టిబి వ్యాధి గ్రస్తులకు పౌష్టికాహారము కిట్స్ అందచేత....



**మదనపల్లి (రిపబ్లిక్ న్యూస్) జులై 01**
ఈ రోజు పి ఎమ్ టి బి ఎ కార్యక్రమంలో భాగంగా వెలుగు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షతన వెలుగు స్కూల్ నందు సంస్థ సెక్రటరీ ఉదయమోహన్‌రెడ్డి గారు 10 మంది టిబి వ్యాధి గ్రస్తులను 6 నెలల పాటు దత్తత తీసుకొని పౌష్టికాహారం అందచేశారు...ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అన్నమయ్య జిల్లా అడిషనల్ డి.ఎం.ఎచ్.ఓ డా.రమేష్ బాబు గారు,మదనపల్లి టిబి యూనిట్ మెడికల్ ఆఫీసర్ డా.శ్రీధర్ గారు పాల్గొన్నారు..ఈ సందర్భంగా డా. రమేష్ బాబుగారు మాట్లాడుతూ జిల్లాలో టిబి తో బాధపడే వారికి పౌష్టికఆహారం అందించేందుకు మరింతమంది దాతలు ముందుకు రావాలని,ఈ రోజు వెలుగు సంస్థ ముందుకు వచ్చి 10 మంది నిర్ధారిత టిబి పేషంట్లను దత్తత తీసుకొని 6 నెల ల పాటు పౌష్టిక ఆహారం కిట్లు అందచేయడం ఎంతో సంతోషంగా ఉందని మానవత సేవ చేస్తూ కూడా టిబి పేషంట్ లను అదుకోవడం ద్వారా వారికి భరోసా కల్పించి టిబి నివారణ కు కృషి చేయడానికి ముందుకు వచ్చిన ఉదయ్ మోహన్ రెడ్డి గారికి వైద్య ఆరోగ్య సంస్థ తరపున ధన్యవాదాలు తెలియచేయడం జరుగుతుంది అని తెలిపారు.. డా.శ్రీధర్ గారు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం , రాష్ట్ర ప్రభుత్వం టిబి నివారణ కొరకు అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అని , అందులో ప్రధానంగా నిక్షయ పోషణ కింద నిర్ధారిత టిబి పేషంట్ లకు దాతల సహకారము తో పౌష్టిక ఆహారం అందచేయడం జరుగుతుంది అని, టిబి రోగులలో అధ్యధికముగా కటిక పేద వారు, వయోవృద్దులు, నిరాశ్రయులు, పసికూనలు, గర్భిణి స్త్రీలు ఉన్నారని వీరందరికి టిబి నివారణ కోసం మందులతో పాటు పౌష్టిక ఆహారం అవసరం అని మరింత మంది దాతలు ముందుకు వచ్చి టిబి పేషంట్ లను దత్తత తీసుకొని టిబి రహిత మదనపల్లి కొరకు కృషి చేయాలని పిలుపును ఇస్తూ ఇందుకు పాత్రికేయులు కూడా సహకారం అందివ్వాలని కోరారు.ఈ సందర్భంగా వెలుగు సంస్థ టిబి రోగులకు పట్టణంలో మరియు గ్రామాలలో అవగాహన కల్పించడానికి టిబి యూనిట్ మదనపల్లి కి దాక్టర్ చే ప్లెక్ డొనేషన్ గా ఇవ్వడం జరిగింది....ఈ కార్యక్రమంలో వెలుగు స్కూల్ ప్రిన్సిపల్ లీలాకుమారి,సోషియల్ వర్కర్ గీత,ఎ.ఎన్.ఎమ్ గీతాంజలి క్షయ నివారణ ఉద్యోగులు దయాలన్, ప్రభాకర్,శాంతి,వనజ కుమారి,సుశీల,తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# 24 వ సంఘ వార్షికోత్సవములు ఘనంగా జరుపుకున్న మిలీనియం బాప్టిస్ట్ చర్చ్





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 1)**కర్నూల్ నగరంలోని ఉద్యోగ నగర్ లో ఉన్నటువంటి మిలీనియం బాప్టిస్ట్ చర్చి నందు 24వ సంఘ వార్షికోత్సవ ఆరాధన మరియు 22వ బైబిల్ ట్రైనంగే, సిటిహెచ్ కోర్స్ వారి గ్రాడ్యుయేషన్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా దైవసందేశమ అందించుటకు తెలంగాణ రాష్ట్రం, వనపర్తి జిల్లా, అమిరచింత మండలం హెడ్ క్వార్టర్స్ లో వున్న కర్మేలు ఎం.బి. సంఘకాపరి. రెవ. %వీ.నా%. హ్యాపీ పాల్ వచ్చి దైవ సందేశం అందించినారు అనంతరము మిలీనియం బాప్టిస్ట్ చర్చి సెమినరీ ప్రిన్సిపల్. రెవ.డా. బి. మణిమంజుల. గ్రాడ్యుయేషన్ విధ్యార్థులకు సర్టిఫికేట్స్ అందించారు. అనంతరం సంఘం సభ్యులు ప్రభుత్వ ఉద్యోగము నందు పదవి విరమణ పొందిన సంఘ సెక్రెటరీ అన్నెపోగు చంద్రశేఖర్ మరియు శ్రీమతి. జెడ్ సుశీలమ్మను సంఘం ఘనంగా సన్మానం చేసినారు ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో మిలీనియం బాప్టిస్ట్ చర్చి సంఘ కుటుంబములు 150 పాల్గొనిరి. 500 మంది ప్రజలు వచ్చి దైవ సందేశం విన్నారు అనంతరంమిలీనియం బాప్టిస్ట్ సంఘ ఫౌండర్ క్రీస్తు రత్న సేవా విభుషన్ క్రైస్తవ విశిష్ట రత్న రెవ.డా. కె.జె. విజయ్ కుమార్ సినియర్ ఫాస్టర్ మాట్లాడుతూ దైవసేవే పరమావధిగా 40 సంవత్సరంల నుండి దైవ సేవలో ఉన్నానని క్రీస్తు సువార్త ధ్యేయంగా సేవ చేస్తున్నానని కర్నూల్ నగరంలో ఉన్న షరీన్ నగర్ ఉద్యోగ నగర్ లో ఉన్న క్రైస్తవ కుటుంబాలకు క్రీస్తు సువార్తను అందించాలని 24 సంవత్సరముల క్రిందట ఉద్యోగ నగర్ లో ఈ మిలీనియం బాప్టిస్ట్ సంఘము ప్రారంభించడం జరిగింది అని 30 కుటుంబముల తో ప్రారంభించిన ఈ సంఘం ఈరోజు 150 మంది కుటుంబాలతో దేవుని ఆశీస్సుల వలన అభివృద్ధి చెందిందని ఈ సేవ తనతో ఆగిపోకుండా ఉండాలని తన కుమారుని కూడా దైవ సేవకే అంకితం చేశాననీ దేవుని ఆశీస్సులతో ఒక సంఘంగా ప్రారంభించిన ఈ మిలీనియం బాప్టిస్ట్ సంఘం దేవుని ఆశీస్సులతో ఐదు అనుబంధ సంఘాలను ఏర్పరచుకొని దైవ సువార్తను ప్రకటిస్తున్నామని మిలీనియం సంఘం స్థాపించిన రెండవ సంవత్సరం నుండి బైబిల్ ట్రైనింగ్ కోర్సులను కూడా ప్రారంభించి తన ఆధ్వర్యంలో ఇప్పటివరకు 1050 మంది వరకు దైవ సేవకులుగా మరియు సంఘ కాపరులుగా తీర్చిదిద్ది



సంఘ పరిచర్య చేసే విధంగా వారిని పంపించడం జరిగిందని డా.కే.జే విజయ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమం కేజే విజయ్ కుమార్ అధ్యక్షతన ఘనముగా జరగనది. ఇందులో అసోసియేట్ సంఘ కాపరి వైస్-ప్రెసరెంట్ జె పౌలు సంఘ పెద్దలు, జి. సుంకన్న, జి. శ్యాం సుందర్ రావు, కె. శాంతిరాజు, పి.ప్రసాద్. వి.రాజు. విజయ్ కుమార్ గిలిగింత వినుకొండ సుధీర్ బాబు పాల్గొన్నారు

# రిడ్జ్ పాఠశాలలో జాతీయ వైద్యుల దినోత్సవం



**కర్నూలు, ప్రతినిధి జులై 1 (రిపబ్లిక్ న్యూస్ )**
స్థానిక లక్ష్మీపురం సమీపంలోని రిడ్జ్ పాఠశాలలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన చిన్న పిల్లల వైద్య నిపుణులు “జి. భరత్ రెడ్డి మాట్లాడుతూ వ్యాధి సోకిన తర్వాత వైద్యం చేయించుకోవడం కంటే, వ్యాధి రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని సూచించారు. మంచి ఆరోగ్యం కోసం పండ్లు, కూర గాయలు, చిరుధాన్యాలను ప్రతి ఒక్కరు తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని విద్యార్థులకు హితబోధ చేసారు, పాఠశాల సి.ఇ.ఓ గోపినాథ్ మాట్లాడుతూ వైద్యం అంటే ఒక వృత్తిగా కాకుండా మనుషులను బ్రతికించే మహా శక్తిగా భావించి ప్రజలకు సేవ చేస్తున్న వెద్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు . ఆరోగ్యమే మహాభాగ్యమని, అందుకోసం ప్రతి ఒక్కరు మంచి ఆహార అలవాట్లను ఆలవరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగానే చిన్న పిల్లల వైద్య నిపుణులు పి. జనార్ధన్ రెడ్డి ఆధ్యర్యంలో అధిక మోతాదుగల చక్కెర పదార్థాలను తీసుకోవడం వలన ఎదురయ్యే దుష్ప్రభావాల పై విద్యార్దులకు అవగాహన కల్పించారు. చివరిగా ఆరోగ్య సమస్యల పై విద్యార్థులకు కల్గిన సందేహాలను డాఎం జి. భరత్ రెడ్డి నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సి.ఇ.ఓ . సౌమ్య గోపినాథ్ , డీన్ రాజేంద్రన్ , ప్రిన్సిపల్ రాజ్ కమల్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# బంగారు పేట నాటు సార స్థావరాలపై ఆకస్మిక దాడులు చేసిన సిఐ చంద్రహాస్




**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 1)** ఈరోజు నవోదయం కార్యక్రమంలో భాగంగా బంగారుపేట నాటు సారా స్థావరాలపై దాడులు చేయడం జరిగింది సుమారు 2000 లీటర్ల బెల్లం ఊట మరియు 40 లీటర్ల నాటు సారా ను ధ్వంసం చేయడం జరిగినది. తదుపరి పసుపుల గ్రామంలో దాడులు అక్కడ 90 లీటర్ల నాటు సారాకు ఉపయోగపడు బెల్లం ఊటను ధ్వంసం చేయడం జరిగినది. తదుపరి 12 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకోవడమైనది సదరుబట్టి మరియు బెల్లం ఊట పశువుల తండాకు చెందిన నిలిసికారి జయమ్మ గా గుర్తించి కేసు నమోదు చేయడం జరిగినది త్వరలో ఆమెను అరెస్టు చేయడం జరుగుతుంది ఈ దాడులలో ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ సుభాషిని మరియు రెహనా ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్, సబ్ ఇన్స్పెక్టర్ మరియు ఈఎస్టిఎఫ్ సబ్ ఇన్స్పెక్టర్ తేజ సిబ్బంది పాల్గొన్నారు.

### నందికొట్కూరు నియోజకవర్గంలోని,

# ఇస్కాల ఎత్తిపోతల పథకం నుంచి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే గిత్త.జయసూర్య



**పాములపాడు జూలై 1 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండల పరిధిలోని, ఇస్కాల ఎత్తిపోతల పథకం నుంచి నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య రైతులకు సాగునీరు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్య ముందస్తుగా స్కీం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బటన్ నొక్కి మోటార్ల ద్వారా సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ సకాలంలో సాగునీరు అందించడం ఎమ్మెల్యే గిత్త.జయసూర్య కి పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ నాయకులు, మండల నాయకులు, రైతులు ఎమ్మెల్యే గిత్త.జయసూర్యకు శాలువాలు కప్పి, మెడలో పూలమాలలు వేసి, పుష్పగుచ్ఛం చేతికి అందించి, ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, మండల నాయకులు హరినాథ రెడ్డి, బల్లమూరి.వెంకటేశ్వరరావు, లక్ష్మీకాంతరెడ్డి, ఏర్వ.నాగేశ్వర్రెడ్డి, లింగస్వామి, శివశంకర్ రెడ్డి, ఇస్కాల గ్రామ సర్పంచ్ మౌలాలి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# విశ్వబ్రహ్మ సొసైటీ జిల్లా అధ్యక్షులు కే శ్రీనివాసులు ఆచారి జన్మదిన వేడుకలు

**మంత్రాలయం జులై2(రిపబ్లిక్ న్యూస్):-**



కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజవర్గం పెద్దకడబూరు మండలం విశ్వబ్రహ్మ సొసైటీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కే. శ్రీనివాసులు ఆచారి కు పుట్టినరోజు వేడుకలు జలవాడి గ్రామములో జలవాడి ప్రజలు, మరియు ఆయన దగ్గర నేర్చుకున్న శిష్యులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.శ్రీనివాసులు డాక్టర్ గా ప్రజలకు చాలా సేవలు అందించారు.వేడుకలు ఇలాంటి పుట్టినరోజులు మరి ఎన్నో జరుపుకోవాలని మారు ఆరోగ్యాలతో ఉండాలని భగవంతుని కోరుకుంటూ కెశ్రీనివాసులు ఆచారిజన్మదినం వేడుకల్లో పాల్గొన్న తమ ప్రియ శిష్యులు సంబరాలు కేక్ కటింగ్ చేసి సంబరాలు జరిపిన ప్రియా శిష్యులు రాముడు దేవా బంగారం ఈ వేడుక కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

### దివ్యాంగుల,వృద్దుల జీవితాలకు నెల నెల ఆసరా....

### మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా ....

**మదనపల్లి( రిపబ్లిక్ న్యూస్ ) జులై 01**



ప్రతి నెల ఒకటవ తేదీ వృద్దులు,దివ్యాంగులు, వితంతువులకు పండుగ రోజని శాసనసభ్యులు షాజహాన్ బాషా పేర్కొన్నారు.మంగళవారం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఇందులో భాగంగా స్థానిక టిడిపి నాయకులు నాగూర్ వలి ఆధ్వర్యంలో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరుకాగా నాగూర్ వలి ఆధ్వర్యంలో పూలమాల, శాలువాతో అపూర్వ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేనివిధంగా సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేస్తున్నారన్నారు. ముఖ్యంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ దేశచరిత్రలో సరికొత్త అధ్యాయమన్నారు.అనంతరం నాగూర్ వలి మాట్లాడుతూ ఏపీని సీఎం చంద్రబాబు నాయుడు,మదనపల్లె నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే షాజహాన్ బాషా అభివృద్ధిపథంలో నడిపిస్తున్నారని కొనియాడారు.నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే జహా పనిచేస్తున్నారన్నారు.అంతేకాకుండా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను సకాలంలో అందజేస్తున్నామన్నారు.ఈకార్యక్రమంలో 13వ వార్డు నుండి నస్రీన్ తాజ్,నవీన్ చౌదరి,గిరీష్ కుమార్,బాలమాలి శేఖర్ మరియు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించాలి



### ఎన్నికల హామీలని నెరవేర్చుతున్నాం
### కర్నూలుకు పరిశ్రమలు తీసుకొస్తాం..
### రాష్ట్ర మంత్రి టి.జి భరత్



**కర్నూలు, ప్రతినిధి జులై 1 (రిపబ్లిక్ న్యూస్ )**
ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. నగరంలోని ఆయన కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన ముఖ్య సమావేశం నిర్వహించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంపై మంత్రి టి.జి భరత్ వారికి దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు ఎన్నో మంచి కార్యక్రమాలు చేశామన్నారు. ప్రజలకు మంచి చేయడం ఒక భాగమైతే.. చేస్తున్న మంచి కార్యక్రమాలను ప్రజలకు అర్థమయ్యేలా చెప్పడం మరొక భాగమన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ వార్డుల్లో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలన్నారు. అధికారంలోకి వచ్చాక పింఛన్ పెంచి ఇచ్చామని, దేశంలో ఎక్కడా లేని విధంగా తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నామన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని, అన్నా క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం పెడుతున్నామని, ఏడాదిలోనే తొమ్మిదిన్నర లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చామన్నారు. ఈ కంపెనీల వల్ల రాబోయే రోజుల్లో లక్షలాది ఉద్యోగాలు వస్తాయన్నారు. కర్నూలుకు పరిశ్రమలు తీసుకొచ్చేందుకు తాను అహర్నిశలు కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వార్డుల్లో 250కిపైగా విద్యుత్ పోల్స్ మార్చినట్లు చెప్పారు. ఒకదాని తర్వాత మరొక సమస్య పరిష్కరిస్తూ ముందుకు వెళుతున్నామన్నారు. కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, కార్పొరేషన్ల డైరెక్టర్లు ముంతాజ్, సంజీవలక్ష్మి, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాక్టర్స్ డే సందర్భంగా జిఎన్ఆర్ హాస్పిటల్ అధినేత నాగేశ్వరయ్య ఆధ్వర్యంలో పేషెంట్లకు పండ్లు బ్రెడ్లు పంపిణీ





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 1)**
కర్నూలు గాయత్రీ ఎస్టేట్లో జిఎన్ఆర్ హాస్పిటల్ డాక్టర్స్ డే సందర్భంగా హాస్పిటల్స్ సిబ్బంది డాక్టర్ నాగేశ్వరయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా హాస్పిటల్స్ సిబ్బంది కేక్ కట్ చేసి నాగేశ్వరయ్యకు తినిపించారు, అనంతరం అతని సతీమణి లక్ష్మీదేవి, డాక్టర్ మహేష్, డాక్టర్ కళా సౌందర్య, డాక్టర్ రాజేంద్రప్రసాద్ ,డాక్టర్ నాగేంద్ర, డాక్టర్ నిహారిక, మరియు డ్యూటీ డాక్టర్లు హాస్పిటల్ సిబ్బంది అందరూ కలిసి పేషెంట్లకు ఫ్రూట్లు, బ్రెడ్ పంపిణీ చేశారు . అనంతరం డాక్టర్ నాగేశ్వరయ్య మీడియాతో మాట్లాడుతూ ప్రతి డాక్టరు కూడా అందరూ ఆరోగ్యంగా ఉంటూ ప్రజలతో అందరూ కలిసిమెలిసి ఉండాలని పేషెంట్ ని ఒక రోగిలా కాకుండా మానవత్వంతో అతను ఆరోగ్యం బాగుపడేలా చూడాలని కోరారు అలాగే డాక్టర్ నాగేశ్వరయ్యకు హాస్పిటల్ సిబ్బంది అందరూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు, కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజ్మెంట్ కుమారు మాట్లాడుతూ జి ఎన్ ఆర్ హాస్పిటల్ నాగేశ్వరయ్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ



మరియు కర్నూల్ లో ఉన్న ప్రతి డాక్టర్లు అందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది మరియు డాక్టర్లు పాల్గొన్నారు

### తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు నిమర్యాదపూర్వకంగా కలసిన రామసముద్రం యువ నాయకులు....



**మదనపల్లి (రిపబ్లిక్ న్యూస్) జులై 01** రెండు రోజుల క్రితం రామసముద్రంలో పర్యటించిన చిన్న బాబు రామసముద్ర అభివృద్ధికి కృషి చేస్తానని మండల నాయకులతో సమావేశమయ్యారు. శ్రీనాథ్ రెడ్డి,అశోక్,హేమంత్ రెడ్డి,రాజు,అశోక్,శివ మరియు యూత్ కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది, మండలంలోని ప్రతి పంచాయతీలో సమస్తాగత ఎన్నికల్లో యువతకి ఎప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చిన శ్రీరామ్ చినబాబు ..

# పీర్ల పండుగకు మఖాన్ కొలువు దీరిన సవారుల స్వరూపాలు

**రామసముద్రం (రిపబ్లిక్ న్యూస్ )జులై 1**



రామసముద్రం మండలంలోని తిరుమలరెడ్డిపల్లె,దిగువపేట,ఆర్. నడింపల్లె,ఎగువపేటలలో కొలువుదీరిన గంధపు పీర్లు మొహరం ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రం పీర్ల మఖాన్ ముస్లింలు భక్తితో మొక్కుకొని గంధపు పీర్లను మంగళవారం కొలువుతీర్చారు. గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు, ప్రజలు పీర్లకు పూజలు చేసి (చదివింపులు)చేశారు.జావ ర్ మాబూసాబ్ మాట్లాడుతూ ఈ గంధపు పీర్లను తొమ్మిది రోజులు పాటు ప్రతి రోజు సదివింపులు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో హిందూ ముస్లిం సోదరులు, కమిటీ సభ్యులు బక్తాదులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పీర్ల ఊరేగింపు,ప్రత్యేక ప్రార్థనలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఈ పండుగలో పీర్లు దైవప్రవక్త హసన్ మరియు హుస్సేన్ ల స్మారకార్థం తయారు చేయబడిన హస్తాకృతి కలిగిన రూపాలు అని వీటిని ఊరేగింపుగా తీసుకెళ్తామన్నారు.

# వైద్యులు ప్రజలకు మానవతా దృక్పథంతో సేవలు అందించాలి: మంత్రి ఫరూక్

### నంద్యాల వైద్యుల సేవలు అభినందనీయం: మంత్రి ఫరూక్

### -తిరుమల పునీత్ ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్యుల దినోత్సవ ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన మంత్రి ఫరూక్

### - ఐ ఎం ఏ కు వైద్య సదస్సులు, ఉచిత వైద్య శిబిరాలు, ప్రజా ఆరోగ్య అవగాహన కార్యక్రమాల నిర్వహణ కోసం భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయిస్తాం: మంత్రి ఫరూక్

**నంద్యాల జూలై 1 (రిపబ్లిక్ న్యూస్) :**
జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకుని జులై 1 వ తేదీన తిరుమల పునీత్ ఆసుపత్రి ఆధ్వర్యంలో చెవి, ముక్కు, గొంతు నిపుణులు డాక్టర్ అనిల్ కుమార్, చర్మవ్యాధి నిపుణురాలు డాక్టర్ హరితల నిర్వహణలో డాక్టర్ అనిల్ కుమార్ తండ్రి దివంగత డాక్టర్ సత్యనారాయణ జ్ఞాపకార్థం రెండు రోజుల ఉచిత వైద్య శిబిరం మంగళవారం రాష్ట్ర న్యాయ,మైనారిటీ శాఖల మంత్రి ఫరూక్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. దివంగత వైద్యులు సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల వైద్యులు సేవా దృక్పథంతో అనేక వైద్య శిబిరాలు,ప్రజా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారని అభినందించారు. వైద్య సదస్సులు, ప్రజా ఆరోగ్య అవగాహన సభలు, వైద్య శిబిరాల నిర్వహణ కోసం నంద్యాల ఐఎంఏ భవనాన్ని నిర్మిస్తామని అభ్యర్థించడంతో వారికి ప్రభుత్వ స్థలం కేటాయించడానికి ప్రతిపాదిస్తున్నామన్నారు. డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ హరిత ప్రతి సంవత్సరం వైద్యుల దినోత్సవం రోజు వారి తండ్రి జ్ఞాపకార్థం ఉచిత వైద్య శిబిరం నిర్వహించి పేదలకు సేవలు అందించడం ప్రశంసనీయమని అన్నారు. నంద్యాలలో స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ వైద్యుల సేవలు అందుబాటులోకి రావడంతో నగరాలకు వెళ్లాల్సిన అవసరం



డాక్టర్ మధుసూదనరావు ను సత్కరిస్తున్న మంత్రి ఫరూక్, వైద్యులు ,రోటరీ క్లబ్ సభ్యులు

తగ్గిపోయిందన్నారు. వైద్యులు ప్రజలకు మానవతా దృక్పథంతో సేవలు అందించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. నంద్యాలలో డాక్టర్ రవి కృష్ణ,డాక్టర్ సహదేవుడు, డాక్టర్ మధుసూదన్ రావు, డాక్టర్ అనిల్ కుమార్ ఇంకా అనేకమంది వైద్యులు వైద్య వృత్తికే పరిమితం కాకుండా, దివ్యాంగుల సేవలు, సాంస్కృతిక,సాహిత్య, క్రీడా, సామాజిక కార్యక్రమాల నిర్వహణలో కూడా క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని అభినందించారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ మంత్రి ఫరూక్ గత నాలుగు దశాబ్దాలుగా నంద్యాల అభివృద్ధిలో కీలక పాత్ర వహించారని, ప్రస్తుతం మంత్రిగా నంద్యాల అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తున్నారని,ప్రభుత్వ కార్యక్రమాలకు వైద్యుల సహకారం కొనసాగిస్తామన్నారు.
నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, రోటరీ మాజీ గవర్నర్లు కల్లూరి రామలింగారెడ్డి, కందుకూరి శ్రీరామ్మూర్తి, చిన్నపరెడ్డి, రోటరీ క్లబ్ అధ్యక్షులు వివేకానంద రెడ్డి, కార్యదర్శి బాలకృష్ణ సమావేశంలో ప్రసంగించారు.
ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ ను డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ హరిత దంపతులు ఘనంగా సత్కరించారు. అదేవిధంగా మంత్రి డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ నర్మద, డాక్టర్ కల్పనలకు వైద్య దినోత్సవ పురస్కారాలు అందించి సత్కరించారు.
ఈ కార్యక్రమంలో ఐఎంఏ నాయకులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ వసుధ, పలువురు వైద్యులు, రోటరీ క్లబ్ సభ్యులు శిబిరంలో చికిత్స పొందడానికి వచ్చిన ప్రజలు పాల్గొన్నారు. ఈ శిబిరంలో 500 మంది రోగులను చూసి,అవసరమైన మామూలు పరీక్షల తో పాటు వినికిడి పరీక్షలు ఉచితంగా నిర్వహించి దాదాపు లక్ష రూపాయల విలువైన మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. వినికిడి యంత్రాలు అవసరమున్న నిరుపేదల పేర్లు నమోదు చేసుకోవడం జరిగింది. వీరికి తదుపరి వినికిడి యంత్రాలు అందజేస్తామని,శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి తేదీలు కేటాయించి ఉచితంగా చేయడం జరుగుతుందని శిబిర నిర్వాహకులు డాక్టర్ అనిల్ కుమార్ తెలిపారు.

# రాయలసీమ ప్రాజెక్టులకు తక్షణమే నీటిని విడుదల చేయాలి.

### తుంగభద్ర ఎగువ, దిగువ కాలువలకు నీటి విడుదల,

### శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నీటి విడుదల చేయాలి.

### కర్నూలు జలవనరుల శాఖ కార్యాలయం దగ్గర నేడు ధర్నా -బొజ్జా

**నంద్యాల జూలై 1 (రిపబ్లిక్ న్యూస్) :**
తుంగభద్ర ఎగువ కాలువ, దిగువ కాలువలకు నీటి విడుదల చేయకుండా తుంగభద్ర డ్యాం నుండి నదిలోకి నీటిని విడుదల చేస్తున్నారనీ...జూన్ 22 నాటికే శ్రీశైలం రిజర్వాయర్ నీటిమట్టం 854 అడుగులకు చేరినా రాయలసీమ ప్రాజెక్టులకు నీటి విడుదల చేయని ప్రభుత్వం తీరుపై రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తపరిచారు.
మంగళవారం నంద్యాల సమితి కార్యాలయంలో బొజ్జా మాట్లాడుతూ..సాధారణంగా రావలసిన రుతుపవనాల కంటే సుమారు 15 రోజులు ముందుగా రాయలసీమలో రుతుపవనాలు ప్రవేశించడంతో గత మే నెలలో వర్షాలు రాయలసీమలో విస్తారంగా కురవడంతో రైతులలో ఆశలు చిగురించి కేసీ కెనాల్, తెలుగు గంగ, ఎస్ ఆర్ బి సి , ఎల్ఎల్సి ఆయకట్టు కింద లక్ష ఎకరాలకు పైగా పొలాలలో పత్తి, మొక్కజొన్న, సోయాబీన్, మినుము, కంది , వేరుశనగ తదితర ఆరుతడి పంటలను రైతులు సాగు చేశారనీ...అయితే వాతావరణ శాఖ అంచనాలకు విరుద్ధంగా రుతుపవనాల గమనం మందగించడంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఈ పంటలను కాపాడుకోవడానికి శ్రీశైలం రిజర్వాయర్ నుంచి ప్రాజెక్టులకు తక్షణమే నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వానికి విన్నవించిటప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడం అత్యంత శోచనీయమని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి విమర్శించారు. శ్రీశైలం రిజర్వాయర్ నీటిమట్టం 869.73 అడుగులు చేరినా రాయలసీమ ప్రాజెక్టులకు నీటి విడుదలకు ముందుకు రాని ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తి పేరుతో రిజర్వాయర్ నుంచి దిగువకు నీటి విడుదల చేయడం పట్ల రాయలసీమ పట్ల పాలకుల నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతోందని ఘాటుగా విమర్శించారు. దుర్భిక్ష వాతావరణం నేపథ్యంలో ఎండిపోతున్న పంటలను కాపాడటానికి, శ్రీశైలం రిజర్వాయర్ మరియు తుంగభద్ర డ్యామ్ నుండి



రాయలసీమలోని వివిధ రిజర్వాయర్లకు, ప్రాజెక్టులకు తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేసారు. నీటి విడుదలలో రాయలసీమ పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా నేడు రాయలసీమ ప్రజాసంఘాలు, అఖిలపక్ష పార్టీల నాయకుల ఆద్వర్యంలో కర్నూలు జలవనరుల శాఖ కార్యాలయం దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని బొజ్జా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ ప్రజా సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలు పాల్గొని రాయలసీమ రైతాంగానికి బాసటగా నిలబడాలని బొజ్జా విజ్ఞప్తి చేసారు.

# నేర నియంత్రనే లక్ష్యంగా అందరూ పని చేయాలి

### జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

**నంద్యాల క్రైం, జులై 1, (రిపబ్లిక్ న్యూస్):**
పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయం నందు మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రనే లక్ష్యంగా పని చేయాలని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నంద్యాల, ఆళ్లగడ్డ, ఆత్మకూరు, డోన్ డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో మాట్లాడుతూ వారి వారి పోలీస్ స్టేషన్లలో ఉన్న పెండింగ్ కేసుల గురించి జిల్లా ఎస్పీ సమీక్షించి ఆరా తీశారు. కేసుల పెండింగ్ కు గల కారణాలను, కేసుల దర్యాప్తులో తీసుకోవలసిన జాగ్రత్తలపై పలు సలహాలు, సూచనలు చేశారు. నేర నియంత్రణలో కేసుల దర్యాప్తులో అత్యాధునిక సాంకేతికతను వినియోగించి నేరాల కట్టడికి పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ లో నమోదయ్యే ప్రతి కేసు వివరాలను క్షుణ్ణంగా సీసీటీఎన్ఎస్లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని అన్ని వివరాలు నమోదు చేయడం వలన కేసుల పూర్తి సమాచారం తెలుస్తుందని అది అందరికీ ఉపయోగపడేలా దోహదం చేస్తుందన్నారు. గ్రేవ్ కేసులు, యుఐ కేసులు, పిటి కేసులు, మర్డర్, సైబర్ క్రైమ్, ఫోక్సో, మిస్సింగ్ కేసులు ,ఎస్సీ ఎస్టీ కేసులపై ఆరా తీస్తూ వాటి దర్యాప్తు పురోగతిపై ప్రత్యేక దృష్టి ఉంచాలని,ప్రాధాన్యత గల కేసులలో ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా భాదితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా రాత్రి గస్తీలు పటిష్టం చేయాలని, రాత్రి వేళలో అనుమానాస్పదంగా అనవసరంగా బయట సంచరించే వారిపై మొబైల్ సెక్యూరిటీ చెక్



డివైస్ ద్వారా వేలి ముద్రలను సేకరించి, వాటిని నేర రికార్డులతో సరిపోల్చి నేరగాళ్ళను పట్టుకోవాలన్నారు. ఎన్ఫోర్స్మెంట్ పై ప్రత్యేక దృష్టి ఉంచాలని ప్రతిరోజు విజిబుల్ పోలీసులలో భాగంగా తనిఖీలు నిర్వహిస్తూ గంజాయి, అక్రమ మద్యం, పీడీఎస్ రైస్ మొదలగునవి అక్రమ రవాణా జరగకుండా నిరోధించాలని బహిరంగ మద్యపానం, డ్రంక్ అండ్ డ్రైవ్ ,మైనర్ డ్రైవింగ్ లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు విస్తృత అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో పాటు, ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలలో,రోడ్డు మలుపులలో రేడియం స్టిక్కర్స్, బారికేడ్స్, జిగ్ జాగ్ డ్రమ్స్ , స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని, రోడ్డు మలుపుల వద్ద అడ్డుగా ఉన్న ముళ్లపదలను తొలగించేలా చర్యలు చేపట్టాలన్నారు. మిస్సింగ్ కేసులు, పోక్సో, మహిళల పై జరిగే నేరాల నివారణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.



ఇటువంటి కేసుల గురించి సిబ్బందికి బ్రీఫింగ్ చేస్తూ అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సబ్ డివిజన్ ఏఎస్పీ మంద జావళి ఆల్ఫోన్స్ , అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు, సాయుధ బలగాల అదనపు ఎస్పి చంద్రబాబు, ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్ కుమార్, ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్, జిల్లాలోని ఇన్స్పెక్టర్లు ,సబ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలి - ఏడిఏ ఆంజనేయ

### ఆదికృత డీలర్ల వద్దనే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలి



**బండి ఆత్మకూరు, జులై 1, (రిపబ్లిక్ న్యూస్):-** రైతులు సాగు భూముల్లో భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించాలని నంద్యాల డివిజన్ వ్యవసాయ అధికారి ఆంజనేయ, డిఆర్సిఏడి చెన్నయ్య,ఏవో పవన్ కుమార్ లు సూచించారు. మంగళ వారం బండి ఆత్మకూరు మండలం పెద్ద దేవలాపురం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ రైతులు భూసార పరీక్ష ఆధారిత ఎరువులు మాత్రమే వాడాలన్నారు.విరివిగా రసాయనిక ఎరువులు వాడటం వల్ల పంటకు చీడపీడలు ఆశించి నష్టం చేకూరుస్తుందని తెలిపారు. సిఫారసు మేరకు మాత్రమే ఎరువులు వాడాలని రైతులను కోరారు. ఆధికృత డీలర్ల వద్ద మాత్రమే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలని చెప్పారు. కొనుగోలు అనంతరం రసీదు తప్పని సరిగా తీసుకోవాలని తెలిపారు.వాటి పంట కాలం పూర్తయ్యేంతవరకు జాగ్రత్త పరచాలని సూచించారు.అలాగే కొందరు అక్రమార్కులు గ్రామాల్లోకి వచ్చి అనధికారంగా విత్తనాలు,పురుగుమందులు లేదా బయో మందులు విక్రయించేందుకు వస్తారని అలాంటి వారి పై జాగ్రత్తగా ఉండాలని విన్నవించారు.అలాంటి వారు ఎవరైనా వచ్చిన వారికి గ్రామంలోనే నిలిపివేసి వ్యవసాయ శాఖ లేదా పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. అంతే కాకుండా మండలంలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని రైతులు ఆందోళన పడవద్దని ఏవో తెలిపారు. ఈ క్రమంలో కౌలు రైతులకు కౌలు గుర్తింపు హక్కు పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం క్షేత్రస్థాయిలో మొక్కజొన్న పంటను పరిశీలించి రెండు శాతం యూరియా ద్రావణాన్ని పిచికారి చేసుకొని బెట్ట నుండి పంటను కాపాడుకోవాలని రైతులను సూచించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది సుహాసిని, గ్రామ సర్పంచ్ పెద్దన్న, రైతులు కృష్ణారెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డాక్టర్లు విభాగ జిల్లా కార్యదర్శి ఎన్నికగా మెహబూబ్ బాషా





**మంత్రాలయం జూలై2(రిపబ్లిక్ న్యూస్):-**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మంత్రాలయం నియోజకవర్గం శాసనసభ్యులు వై బాలనాగిరెడ్డి ఆశీస్సులతో మంత్రాలయం యువ నాయకులు వై ప్రదీప్ రెడ్డి మరియు ధరణి రెడ్డి యొక్క ఆశీస్సులతో కర్నూలు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, డాక్టర్ల విభాగ కమిటీలో మెహబూబ్ భాష కార్యదర్శిగా నియమించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపాడు. రాబోయే రోజుల్లో మంత్రాలయం నియోజకవర్గం శాసనసభ్యులు వై బాలనాగిరెడ్డి ని ఐదవ సారి ఎమ్మెల్యేగా చేసుకుని, క్యాబినెట్లో అన్నగారికి మంత్రి పదవి రావాలని కోరుతూ, వచ్చే విధంగా పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తానని, మాటిస్తున్నాను. ఈ అవకాశం కల్పించినటువంటి, ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, యువ నాయకులు ప్రదీప్ రెడ్డి,ధరణి రెడ్డి కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసాడు.

# మొహర్రం పండుగను ప్రశాంతంగా జరుపుకోండి

### : ఎస్ఐ:హనుమంతు రెడ్డి



**మంత్రాలయం జూలై 2(రిపబ్లిక్ న్యూస్):-**కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం కోసిగి మండల ప్రజలకు కోసిగి సబ్ ఇన్స్పెక్టర్ హనుమంతు రెడ్డి తెలియ జేయడం ఏమనగా కోసిగి మండలం లోని ప్రతి గ్రామములో గ్రామ పెద్దలు, యువకులు ఈనెల 6వ తేదీన జరిగే మొహర్రం పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. అలాగే గ్రామాల్లో ఎవరైనా అల్లర్లు గాని గొడవలు గాని తోపులాట తోసుకొని అల్లర్లు సృష్టించాలని చుస్తే మరియు గొడవలు పడితే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే క్రిమినల్ కేసు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు.

# జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్, తాహేరా ఎడ్యుకేషనల్ సోసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం..







**నంద్యాల.. జులై..01 (రిపబ్లిక్ న్యూస్)**
నంద్యాల నడిగడ్డలోని రాయల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణంలో అప్పటి పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, డాక్టర్ బి సి రాయ్ జన్మదినమైన జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా అలాగే ప్రముఖ ప్రజా వైద్యుడు డాక్టర్ వి. బ్రహ్మారెడ్డి జన్మదిన సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ మరియు తాహెరా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యవర్గ సభ్యుడు యాకుబ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు డాక్టర్ బాబన్, సీనియర్ మహిళా వైద్యురాలు డాక్టర్ నెరవాటి అరుణకుమారి, ప్రముఖ మానసిక వైద్యురాలు డాక్టర్ ఆరిఫా భాను, రెడ్ క్రాస్ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల ముఖ్య అతిథులుగా పాల్గొనగా రెడ్ క్రాస్ జిల్లా కోశాధికారి నాగేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ భాష, తేలకపల్లి చైతన్య, రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ల్యాబ్ టెక్నీషియన్ రమేష్, డిఎఫ్ఓ అబ్దుల్ సమీ, రాయల్ స్కూల్/నారాయణ స్కూల్ కరస్పాండెంట్ ఇషాక్ వలి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబన్, డాక్టర్ అరుణకుమారి, డాక్టర్ అరిఫాబానులను ఘనంగా సన్మానించారు. అలాగే తాహారా ఎడ్యుకేషనల్ సొసైటీ, రాయల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ సిబ్బంది రిజ్వానా, సుమతి, హుస్సేన్ బాషా, రేష్మ మరియు యాకూబ్ ఇషాక్ మిత్ర బృందము దాదాపు 25 మందికి పైగా రక్తదానం చేశారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ఏర్పాటుయినప్పటి నుంచి రక్తం కొరత లేకుండా అవసరమైన వారికి సేవలు అందిస్తున్నారని, జిల్లాలో రెడ్ క్రాస్ సేవలను కొనియాడారు. అలాగే రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన యాకూబ్, ఇషాక్, వారి మిత్రులను అభినందించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# బీజేపీ అధ్యక్ష పదవిని బీసీ సామాజిక వర్గానికి కేటాయించకపోవడం అన్యాయం

### ఎమ్మెల్యే రాజాసింగ్ నామినేషన్ ను అనుమతించకపోవడం దుర్మార్గమైన చర్య

### జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్

**తాండూరు జూలై 1 (రిపబ్లిక్ న్యూస్)**



తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్ష పదవి బీసీ సామాజిక వర్గానికి కాకుండా ఇతరులకు కేటాయించడం బీసీలకు ఆ పార్టీ అన్యాయం చేసిందని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు, తాండూరు నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ విమర్శించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కావడానికి ముగ్గురు బీసీ ఎంపీలు, బీసీ ఎమ్మెల్యే అనేకమంది బీసీ సీనియర్ నేతలకు ఉన్న ఆ పార్టీ అవకాశం కల్పించలేదని అన్నారు. గతంలో బీసీల ముఖ్యమంత్రిని చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిందని కనీసం శాసనసభ పక్ష నేతగా కూడా బీసీలకు అవకాశం ఇవ్వలేదు అని అన్నారు. ఇప్పుడు ఒక బీసీ నాయకుని రాష్ట్ర అధ్యక్షునిగా నియమిస్తారని అనుకున్న చివరి క్షణంలో బీసీలకు మొండి చేయి చూపిందని విమర్శించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కు అవకాశం ఇస్తే తెలంగాణ రాష్ట్రంలో బిజెపి బలపడేదని అన్నారు. బిసి ఎమ్మెల్యే రాజాసింగ్ ని రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం నామినేషన్ కు అనుమతించకపోవడం మరి దుర్మార్గమైన చర్య అని ఖండించారు. ఇలాంటి సంఘటనలు చేస్తున్న బిజెపి పార్టీకి రానున్న రోజులలో ప్రజల లో బలహీనపడడం ఖాయమని అన్నారు.

# పూటకో పార్టీ మార్చే బిసి నాయకులు బిజెపి ని విమర్శించే అర్హత లేదు.

### కార్యకర్త గుర్తింపు బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి

### బిజెపి పార్టీని విమర్శిస్తే ఖబర్దార్

### తాండూరు పట్టణ బిజెపి అధ్యక్షులు నాగారం మల్లేశం

**తాండూరు జూలై 1 (రిపబ్లిక్ న్యూస్)**

బీసీ కండువా కప్పుకొని పూటకో పార్టీని మారుస్తూ, బీసీ నాయకులను మోసం చేస్తున్న బీసీ నాయకులు బిజెపి అధ్యక్ష పదవి నియామకం పై మాట్లాడే అర్హత వారికి లేదని తాండూరు పట్టణ బిజెపి అధ్యక్షులు నాగారం మల్లేశం బీసీ నాయకులను హెచ్చరించారు. మంగళవారం నియోజకవర్గానికి చెందిన ఓ బిసి నాయకులు బిజెపి రాష్ట్ర అధ్యక్షుని ఎంపిక పై విమర్శలు చేస్తూ విడుదల చేసిన ప్రకటన పై బిజెపి పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం తీవ్రంగా ఖండిస్తూ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. తాండూరు నియోజకవర్గం లో బీసీల పేరు చెప్పుకొని పూటకు ఒక్క పార్టీతో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ కండువా కప్పుకొని బీసీ నాయకులను మోసం చేస్తూ, పార్టీ కండువాలను మార్చే బిసి నాయకులకు బిజెపి పార్టీ గురించి, పార్టీ అధ్యక్షుని ఎంపిక పై మాట్లాడే అర్హత లేదని అన్నారు. తాండూర్ నియోజకవర్గంలో బిసి నాయకుడి ప్రవర్తన అందరూ గమనిస్తున్నారని అన్నారు. గతంలో ఎంపీ బండి సంజయ్ విసిరినా చాలెంజ్ ను గుర్తు చేశారు. బిసి ముఖ్యమంత్రిగా బిజెపి పార్టీ తెలంగాణ లో ప్రకటించింది బిజెపి అని అన్నారు. అంతేకాక ఒక దేశ ప్రధానమంత్రి కూడా బీసీ బిడ్డని అన్నారు. అధ్యక్ష పదవి పార్టీలో కార్యకర్త గుర్తింపుకు నిదర్శమని అన్నారు. ఇలాంటి బీజేపీ పార్టీ పై కండువాలు మార్చే బిసి నాయకులు విమర్శించే స్థాయి కాదని మండిపడ్డారు. గతంలో బీసీ ఎమ్మెల్యే కు మద్దతు పలకవలసిన బీసీ నాయకులే మద్దతు తెలుపకుండా బీసీలకు బిసి నాయకులే అన్యాయం చేశారని, అది అందరికీ తెలుసు అని అన్నారు. ఇకపై బీసీ అధ్యక్షుడు నియమకం పై కానీ బిజెపి పార్టీ పై మాట్లాడితే ఖబర్దార్ అని హెచ్చరించారు.



# గ్రామాల అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి గ్రామస్తుల సహకారం అవసరం

### కలిసికట్టుగా గ్రామ అభివృద్ధి సమస్యలను పరిష్కరిద్దాం

### యాలాల మండల ఎంపీఓ యాదయ్య



**యాలాల జూలై 1 (రిపబ్లిక్ న్యూస్)**

గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటే గ్రామస్తుల సహకారం ఎంతగానో అవసరమని యాలాల మండల ఎంపీఓ యాదయ్య పేర్కొన్నారు. మంగళవారం యాలాల మండలం జక్కేపల్లి గ్రామాన్ని గ్రామ కార్యదర్శి వెంకటప్పతో కలిసి సందర్శించారు. గ్రామంలో ఉన్న పారిశుద్ధ్యం మరియు ఇంటి ముందున్న మరో కాలువ తీరును ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా గ్రామస్తులతో ఆయన మాట్లాడుతూ గ్రామంలో రోడ్లపై మరుగునీరు కారణంతో అనేక రోగాలు వ్యాధులు వ్యాపించే అవకాశాలు ఉన్నాయని వీటిని గ్రామస్తులు గ్రహించాలని అన్నారు. నీటి నిలవకుండా చూడాలని అన్నారు అదేవిధంగా గ్రామకంఠ భూమిని ఆక్రమించి నిర్మించిన ప్రహరీ గోడలను తొలగించాలని యజమానులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి చెందాలన్నా గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్న గ్రామ ప్రజల సహకారం ఎంతగానో అవసరమని అన్నారు. ప్రజలందరికీ సమాన న్యాయంతో సమస్యలను పరిష్కరించేందుకు అందరితోపాటు అవసరమని అన్నారు గ్రామస్తులు కలిసికట్టుగా గ్రామ అభివృద్ధికి సహకరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అమృతయ్య యాదిరెడ్డి గ్రామస్తులు తదితరులు ఉన్నారు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రులకు పాలాభిషేకం నిర్వహించిన గొర్రెల కాపరులు, యాదవులు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జులై 1 ( రిపబ్లిక్ న్యూస్)**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని బొమ్మరెడ్డిపల్లి గ్రామంలో గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు జంగ మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు,తుమ్మల నాగేశ్వర్ రావు,ఉత్తం కుమార్ రెడ్డి మరియు ఎస్సి ఎస్టీ మైనారిటీ వృద్దుల వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల చిత్రపటలకు బాధిత గొర్రెల కాపరుల తో కలిసి బొమ్మరెడ్డిపల్లి గ్రామంలో గొర్రెల మందల వద్ద పాల భిషేకం చేశారు ఈ కార్యక్రమనికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని యాదవులకు ఇచ్చిన మాట ప్రకారం బాధితులను ఆధుకుందన్నారు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్ మండల అధ్యక్షుడు జంగ మహేందర్ యాదవ్ లు మాట్లాడుతు యాదవ కుర్మ కుటుంబాలను మాట ఇచ్చిన నెల రోజులలోనే రాష్ట్ర చరిత్రలో ఎక్కడ లేని విధంగా వెంటనే స్పెషల్ ప్యాకెజి కింద ఐదు లక్షల పది వేల రూపాయలు నష్ట పరిహారం అందించన ఘనత మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కే దక్కుతుందని యాదవులకు పెద్దన్నగా ఉంటు వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తారని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో యాదవ సంఘ%శీ% జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల నాగరాజు యాదవ్ గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు జంగ మహేందర్ యాదవ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ఈధుల శ్రీనివాస్ జనగామ తిరుపతి గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం మండల కార్యదర్శి ఆవుల మహేష్ తుమ్మల తిరుపతి తుమ్మల మహేష్ రాధారపు తిరుపతి గొర్రెల కాపరులు కొమ్మ రాజేశం కనుకయ్య రేషవేణి మల్లేశం దాడి నాగయ్య సమ్మెట రాజేశం తదితరులు పాల్గొన్నారు

# బడుగుల ఆత్మగౌరవం నిలబెట్టేలా ఇందిరమ్మ ఇండ్లు

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి



**ఆదిలాబాద్ జిల్లా జులై 01 (రిపబ్లిక్ న్యూస్):-** బడుగు బలహీనవర్గాల ఆత్మగౌరవం నిలబడే విధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి అన్నారు.బోథ్ మండల పరిధిలోని ధన్నూర్ బి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలిసి నూతన ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన పొరపాట్లు ఇక్కడ జరగకుండా లబ్ధిదారులు స్వేచ్ఛగా మధ్య దళారులు లేకుండా ప్రభుత్వం నుండి నేరుగా సహాయం పొందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు అందజేస్తుందని, త్వరలోనే గిరిజనులకు ఐటీడీఏ ద్వారా ప్రత్యేక కోట కింద ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతున్నాయని, మంత్రి సీతక్క చొరవతో రెండో విడతలో దన్నూర్ బి గ్రామానికి మరింత మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ .జిల్లా కార్యదర్శి ఎల్మ వినయ్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి శిరీష, కారోబరి సతీష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి.

### తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా ఇవ్వండి

### పట్టణ అభివృద్ధికి సహకరించండి

### తాండూరు పురపాలక కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి

### 11వ వార్డులో స్వచ్ఛత పై అవగాహన

**తాండూరు జూలై 1 (రిపబ్లిక్ న్యూస్)**

తమ ఇంటి పరిసరాలతో పాటు, కాలనీలో పరిశుభ్రత ను పాటించాలని తాండూరు మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి అన్నారు. ఒక్క మార్పు అభివృద్ధికి మలుపు,లో భాగంగా 100 రోజుల కార్యచరణలో మంగళవారం మున్సిపల్ పరిధిలోని సాయి పూర్ , 11వ వార్డులో స్వచ్ఛత, పరిసరాల పరిశుభ్రత పై మున్సిపల్ అధికారులు మెప్మా సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి హాజరయ్యారు. కాలనీలోని ప్రజలకు స్వచ్ఛత , పరిసరాల పరిశుభ్రత పై





వివరించారు. కాలనీ స్వచ్ఛత పై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి మాట్లాడుతూ .. తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటంతో పాటు, కాలనీలో కూడా శుభ్రత పాటించాలని అన్నారు. ఎక్కడపడితే అక్కడ కాలనీలో చెత్త వేయరాదని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచకపోతే కాలనీలో చెత్తాచెదారం పేరకపోయి అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. ప్రస్తుత సీజన్లో తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా అందించాలని అన్నారు. కాలనీలో శుభ్రతను పాటించాలని అన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కాలనీ లో శుభ్రత పాటిస్తే పట్టణ అభివృద్ధి వేగంగా కొనసాగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పాటించాలని అన్నారు. ఒక్క మార్పుతో అభివృద్ధి కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు బంటు వేణు, మున్సిపల్ మెప్మా సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు గుర్తింపు కార్డుల పంపిణీ



**యాలాల జూలై 1 (రిపబ్లిక్ న్యూస్)**గ్రామపంచాయతీ కార్మికులుగా పనిచేసే కార్మికులకు మంగళవారం యాలాల మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గ్రామపంచాయతీ ఎంపీవో యాదయ్య గుర్తింపు కార్డులను కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీఓ యాదయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులను గుర్తించే విధంగా ప్రభుత్వం గుర్తింపు కార్డులు అందించడం శుభ పరిణామం అని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన పనిని గ్రామంలో శ్రద్ధతో పనిచేసే ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే ఇచ్చిన ప్రతి పనిని కార్మికులు చేసి అధికారుల మన్ననలు పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు బుగ్గప్ప ,సిపిఎం నాయకులు శ్రీనివాస్ గ్రామపంచాయతీ మండల అధ్యక్షులు ఆరిఫ్, గ్రామపంచాయతీ కార్మికులు షబ్బీర్, శ్యామమ్మ, అంతమ్మ, చంద్రప్ప, మొగులప్ప, లక్ష్మి, శివకుమార్ మరియు తదితరులు ఉన్నారు.

# మంత్రిఅడ్లూరి లక్ష్మణ్ ని కలిసి

### శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై02రిపబ్లిక్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గంతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన మంత్రివర్గ విస్తరణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ%డ%ఎస్టీ%డ%మైనారిటీ. సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఈరోజు వారి నివాసం లో వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి .ఈ కార్యక్రమంలో వారితోపాటు చెరుకు శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాట ఇచ్చినం నిలబెట్టుకున్నాం

### : పసుల చంటి కాంగ్రెస్ అధికార ప్రతినిధి



**ఆదిలాబాద్ జిల్లా జులై 1 (రిపబ్లిక్ న్యూస్ )** ఆదిలాబాద్ జిల్లా బోథ్ సామాజిక ఆసుపత్రికి ముగ్గురు పీజీ వైద్యులు, ఐదుగురు ఎంబిబిఎస్ వైద్యులను జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి తెలిపారు. ఈ సందర్భంగా చంటి మాట్లాడుతూ వెనుకబడిన బోథ్ ప్రాంతంలో ఎనిమిది మంది వైద్యులను అత్యవసర పరిస్థితుల్లో కేటాయించిన ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ అదిలాబాద్ రిమ్స్ డైరెక్టర్ , డి సి హెచ్ ఓ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గతంలో ఇచ్చిన హామీ మేరకు వైద్యులను భర్తీ చేయించిందని అన్నారు. ప్రజా పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని మరోసారి రుజువైందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంగారెడ్డి మాజీ చైర్మన్ గొల్ల రాజు బత్తుల రమేష్ గాజుల పోతున్న అబ్రార్ పాల్గొన్నారు.

# పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచి ఘటనా స్థలాన్ని పరిశీలించిన కేంద్రమంత్రి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై02రిపబ్లిక్ న్యూస్**

పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచి పరిశ్రమలో సోమవారం రియాక్టర్ పేలడంతో పలువురు కార్మికులు మృతిచెందగా, మరికొందరికి తీవ్ర గాయాలైన విషయం తెలిసిందే. మంగళవారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రావు సిగాచి పరిశ్రమకు చేరుకున్నారు. ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం రియాక్టర్ పేలుడు ఘటనకు సంబంధించిన వివరాలను స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు.



# పేదలకు వైద్యం అందించడం

# వైద్యులకు దేవుడిచ్చిన గొప్ప వరం

## కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షులు పోచయ్య





సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై02రిపబ్లిక్ న్యూస్ నారాయణఖేడ్ నియోజకవర్గం కల్లేరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ సమాజంలోని నిరుపేదలకు ప్రభుత్వం ద్వారా అందించే వైద్యం డాక్టర్ లకు దేవుడిచ్చిన వరమని కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షులు పోచయ్య అన్నారు. మంగళవారం నాడు స్థానిక %జూజ% లో "డాక్టర్స్ దే"సందర్భంగా .శ్రీమతి జీభా . పవన్ కుమార్,వై ద్యులను సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం పేదల కొరకు ఎన్నో పథకలను అమలు చేస్తుందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా 10. లక్షలు పెంచడం జరిగిందన్నారు. వైద్యాశాఖ లో కాళీ పోస్టు లు భర్తీ కి శ్రీకారం చుట్టిందన్నారు. మారుమూల ఉన్న గ్రామాలకు. తండా లకు సైతం వైద్యం అందించడం వైద్యాశాఖకు డాక్టర్లకు. సిబ్బంది కీ మా సహకారం ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమం లోవైద్యాసిబ్బంది%జనూ%. సూపర్ వైజర్. మాణిక్యం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , దేవదాస్. నీటిసంగం మాజీ చైర్మన్ , వెంకటరెడ్డి.మాజీ ఉపసర్పంచ్. ఫహీం,

# భక్తులకు సులభతర దర్శనం కల్పించాలి

## - అన్న ప్రసాదం, ప్రసాదాల తయారీలో నాణ్యత పాటించాలి

## - పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి - దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ గురు ప్రసాద్







**మహానంది, జూలై 1,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలోని ప్రధాన దేవస్థానాల్లో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, కమిషనర్ రామచంద్ర మోహన్ లు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నారని జిల్లా దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ పి. గురు ప్రసాద్ తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మహానంది దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాల కల్పనపై మంగళవారం క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాదాల తయారీ కేంద్రం, క్యూలైన్ల నిర్వహణ, ఆర్జిత సేవా టికెట్ కౌంటర్లు, మరుగుదొడ్ల సౌకర్యం తదితర వాటిపై పరిశీలించి స్థానిక అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీసీ గురు ప్రసాద్ మాట్లాడుతూ శ్రీ మహానందీశ్వర స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు సులభతర దర్శనం కల్పించి సంతృప్తి కలిగేలా ఏర్పాట్లు చేపట్టాలని కోరారు. రాష్ట్రంలోని 34 ప్రధాన దేవాలయాల్లో ఆన్లైన్ వ్యవస్థ పెట్టేందుకు దేవదాయ శాఖ ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. ఇప్పటికే పలు దేవస్థానాల్లో ప్రవేశపెట్టినట్లు చెప్పారు. శ్రీ మహానందీశ్వర స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఉచిత మరుగుదొడ్ల సౌకర్య కల్పనలో భాగంగా మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని సూచించారు. ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్య పనులు మెరుగుపరచాలని ఆదేశించారు. ప్రసాదాల తయారీలో నాణ్యత పాటించాలని కోరారు. దేవదాయ శాఖ నిబంధనల మేరకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. దేవస్థానం ప్రాంగణంలో ఉన్న దుకాణాల్లో ఎమ్మార్పీ ధరలు విక్రయించేలా చూడాలన్నారు. మహానందీశ్వర స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులతో ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు. అన్న ప్రసాద కేంద్రంలో భక్తులకు వడ్డించే ఆహార పదార్థాల విషయంలో నాణ్యత పాటించాలని, భక్తుల పట్ల మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి తనిఖీలు ఉంటాయన్నారు. ప్రసాదాల తయారీ నాణ్యత కమిటీ, సీసీ కెమెరాల పర్యవేక్షణ కమిటీ సభ్యులకు సంబంధించిన పత్రాలను అడిగి తీసుకున్నారు. ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి, ఏఈఓ ఎరమల మధు, ఆలయ సూపరింటెండెంట్లు అంబటి శశిధర్ రెడ్డి, నీలకంఠ రాజు, ఇన్చార్జి సూపరింటెండెంట్ పి. సుబ్బారెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో తిరుగుతూ ఏర్పాట్లను పరిశీలించారు.

# భారతీయ అంబేద్కర్ సెనగా కదిలిన దళిత యువత

## తుమ్మిందపాళ్యం గ్రామ సమస్యల్ని తీర్చాలంటూ ఎంపిడిఓ కి విన్నప్పం.





**చిత్తూర్ రూరల్ 1జులై ( రిపబ్లిక్ న్యూస్ ):**చిత్తూర్ జిల్లా,చిత్తూర్ రూరల్ మండలం,తుమ్మిందా పాళ్యం గ్రామ యువకులు చిత్తూరు MPDO గారి దివ్య సముఖమునకు తుమ్మిందపాళ్యం హరిజనవాడ పై తెలిపిన విలాసములో స్థిరనివాసం ఉంటున్న దళిత యువకులు భారతీయ అంబేద్కర్ సేనా తరపున తమ గ్రామం దళిత వాడలో రోడ్డు గుంతల మయంగా ఉన్నది మరియు డ్రైనేజి కాలువ లేనందున రోడ్లలో డ్రైనేజి నీళ్ళు మరియు వర్షం వచ్చినప్పుడు వర్షపు నీళ్ళు కలుషితమై రోడ్లలో ప్రవహిస్తున్నది అంటూ ఇందువలన విష కీటకాలు మరియు విష సర్పములు ఎక్కువగా సంచరించుచున్నఅందున దోమల బెడద ఎక్కువగా ఉన్నది అంటూ వీధి లైట్లు కూడా లేక రాత్రి వేళలో బయటకు వచ్చుటకు చాలా ఇబ్బందిగా ఉన్నఅందున్న, తమ గ్రామంలో సుమారు 300 కుటుంబాలకు పైబడి జనాభా కలరు కాబట్టి తమకు మంచి నీటి కొరత కలదు. నీటి ఎద్దడితో చాలా ఇబ్బందికావున ఎంపిడిఓ తమపై దయవుంచి పై తెలిపిన విషయమై పరిశీలించి పై తెలిపిన వసతులు కల్పించి తమకు న్యాయం చేయగలరని కోరి ప్రార్థిస్తున్నట్లు తెలుపుకున్నారు, ఈ కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేనా జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి దేవన్ తో బాటు తుమ్మిందపాల్యం దళితవాడ యువకులు గౌతం, సందీప్ , సోమ్, రాకేష్, నిరంజన్ నరేష్ తాఫహితరాలు పాల్గొన్నారు.

# ప్రైవేటు,కార్పొరేట్ స్కూళ్లలో 25% సీట్లు

# ఎస్సీ, ఎస్టీ లకు సీట్లు కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటాం

## త్వరలో నియోజకవర్గాలకు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్

## సచివాయలం లో అధికారులతో సమీక్ష లోదమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (హైదరాబాద్) జులై 1 (రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హైదరాబాద్ సచివాలయంలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్నారు

ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూతనకు కేటాయించిన శాఖల్లో ఉన్న అధికారులతో అన్ని అంశాలపై సమాచారం తీసుకోవడం జరుగుతుందని,ఏప్రిల్ 2025 వరకు ఉన్న అన్ని రెసిడెన్షియల్ హాస్టల్స్ మరియు బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో పెండింగ్ బిల్లులు క్లియర్ చేయడం జరిగిందని,విద్యార్థులకు యూనిఫామ్స్,బుక్స్,షూస్ లకు సంబంధించిన టెండర్లు త్వరలోనే పిలవడం జరుగుతుందని,గత పదేళ్లపాటు అధికారంలో ఉన్న పాలకులు చేసినట్లుగా మేము చేయడం లేదనీ,డైట్,రెంటల్ తో సహా అన్ని బకాయిలను క్లియర్ చేశామని ఆయన అన్నారు అన్ని ప్రైవేటు,కార్పొరేట్ స్కూళ్లలో 25% సీట్లు %జాజ,నా% లకు సీట్లు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు ,ప్రతీ నెల హాస్టల్ బిల్డింగ్స్ అద్దె చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆర్థిక మంత్రిని కోరడం జరిగిందని అయన పెర్కొన్నరు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రతీ నియోజకవర్గంలో 2- 3 సంవత్సరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ప్రారంభిస్తామని ఆయన ఈ సందర్భంగా అన్నారు ,డైట్, కాస్మోటిక్ చార్జెస్ పెంచి వాటిని చెల్లించడం జరిగిందని,సంక్షేమ, గురుకుల ,బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని అయన పెర్కొన్నారు రాబోయే రోజుల్లో విద్యార్థులకు యూనిఫామ్స్ విషయంలో ఆలస్యం జరగకుండా చూస్తామని,గురుకులాల్లో ఆత్మహత్యలు జరగడానికి అనేక కారణాలున్నాయని,సోషల్ మీడియా వాడకాన్ని తగ్గించే విధానంగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అలుగు వర్షిణి తో పాటు ఆయా శాఖ ల అధికారులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా రమేష్ గౌడ్ జన్మదిన వేడుకలు

**రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు**

**'అనంత'లో రక్తదాన శిబిరం, అనాథలకు దుప్పట్లు పంపిణీ**

**భారీ ఎత్తున అన్ని, ప్రజాసంఘాల నాయకులు శుభాకాంక్షలు వెల్లువ**

**వేలాది మంది అభిమానులు, బంధుమిత్రులతో కిక్కిరిసిన రమేష్ గౌడ్ స్వగృహం**

**గజమాలలతో సత్కారం ...**







**అనంతపురం, జులై 01 ( రిపబ్లిక్ న్యూస్ ) :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా టాస్క్ ఫోర్స్ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు రమేష్ గౌడ్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మంగళవారం జేఎన్టీయూ రోడ్ శారదనగర్‌లోని ఆయన స్వగృహం వద్ద ఆయన అభిమానులు జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన వచ్చింది. పెద్ద సంఖ్యలో యువత రక్తదానం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రమేష్ గౌడ్ అభిమానులు సేవా కార్యక్రమాలు చేపట్టారు. పార్టీలకు అతీతంగా రమేష్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. బంధుమిత్ర శ్రేయోభిలాషి అభిమానులతో ఆయన స్వగృహం కిక్కిరిసిపోయింది. పలువురు నాయకులు ఆయనను గజమాలలతో సత్కరించారు. అదేవిధంగా పుష్పగుచ్చాలు అందజేసి, పూలమాలలు వేసి, శాలువాలతో సన్మానించారు. పలువురు ప్రముఖులు, పార్టీల నేతలు ఫోన్ల ద్వారా రమేష్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పెద్ద సంఖ్యలో హాజరైన వారికి రమేష్ గౌడ్ అభిమానులు భోజన వసతి కల్పించారు. అనంతరం రాంనగర్‌లోని అనాథ ఆశ్రమంలో దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే గుంటూరు, తెనాలి, రేపల్లె, విజయనగరం తదితర పట్టణాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టారు. పుస్తకాలు, అన్నదానం, దుప్పట్లు పంపిణీ, రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈడిగ సంఘం పెద్దలు ఆదినారాయణ గౌడ్, ఈడిగ సంఘం జిల్లా అధ్యక్షులు సురేంద్ర కుమార్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వీబీ భాస్కర్‌బాబు, రాయలసీమ జిల్లాల అధ్యక్షులు చంద్రాచర్ల హరి, ప్రధాన కార్యదర్శి విష్ణు, జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు ఐఎంఎం బాషా, జేఏసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు మూర్తి, ఎస్సీ జనసంఘం వ్యవస్థాపక అధ్యక్షులు దాసగానిపల్లి కుళ్లాయప్ప, వాల్మీకి సంఘం సాకే ఆదినారాయణ, బీసీ సంక్షేమ సంఘం పుట్టపర్తి జిల్లా అధ్యక్షులు నామాల శంకర్, వడ్డెర సంఘం నాయకులు సంపంగి గోవర్ధన్, హిందూపురం బీసీ నాయకులు కేఈ శ్రీకాంత్ గౌడ్, లబ్బే రాఘవ, వెంకటేశ్, అనిల్, బీసీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు కేశవ, భరత్, తాడిపత్రి నాయకులు సుబ్రమణ్యం, వెంకటేశులు, కళ్యాణదుర్గం నాయకులు మధు, శంకర్, పామిడి జగదీష్‌గౌడ్, దుర్గా గౌడ్, కదిరి శ్యాంబాబు, వైసీపీ రిలాక్స్ నాగరాజు, సుకేష్, కిరణ్, అంకే తేజ, గణేష్, వెంకట్, అచ్యుత్, రేణుకా యల్లమ్మ సొసైటీ అధ్యక్షులు నాగేష్ గౌడ్, రామ్మోహన్ గౌడ్, వైసీపీ మైనార్టీ నాయకులు హిద్దూ, ఆసిఫ్, పెద్ద ఎత్తున యువకులు తదితరులు పాల్గొన్నారు.

**విజయవాడ ఎస్కేసీవీ చిల్డ్రన్ ట్రస్టులో..**

మహాత్మ జ్యోతిబా పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలతో, పోరాట పటిమతో బీసీల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న నాయకుడు.. బీసీ అనే పదాన్ని పేరులోనే క్యాప్షన్‌గా చేసుకుని ప్రజల్లో నిరంతరం శ్రమిస్తున్న శ్రామికుడు.. కర్షకుడు.. పేదల పెన్నిధి బీసీ రమేష్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా విజయవాడలోని ఎస్కేసీవీ చిల్డ్రన్ ట్రస్టులో అనాథ పిల్లల ద్వారా కేక్ కటింగ్ చేసి పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఉద్యోగ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గుంటుపల్లి ఉమా మహేశ్వర, విజయవాడ అధ్యక్షులు చెప్పాడా చందు, రెడ్‌క్రాస్ సొసైటీ మెంబర్ రఘు యాదవ్, విశ్వబ్రాహ్మణ నాయకులు లక్కోజు శివ, బీసీ నాయకులు జన, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు. వైఎస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో .. ఏ7 కన్వెన్షన్ హాలులో వైసీపీ యువ నేత, రాష్ట్ర కార్యదర్శి, జిల్లా టాస్క్ ఫోర్స్ సభ్యులు రమేష్ గౌడ్ పుట్టిన రోజు సందర్భంగా వైసీపీ నాయకులు మంగళవారం నగరంలోని ఏ7 కన్వెన్షన్ హాలులో పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ముఖ్యనేతలు అనంత చంద్రారెడ్డి తదితరులు హాజరయ్యారు. అనంతరం రమేష్ గౌడ్ కేక్ కట్ చేయగా, ఆయనకు స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కార్పోరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

